గర్వభంగం

— ధనికొండ
హనుమంతరావు

గర్వభంగం

(కథల సంపుటి)

రచన :

ధనికొండ హనుమంతరావు

ప్రచురణ :

వాణీ నికేతనం, తెనాలి.

సోల్ డిస్ట్రిబ్యూటర్సు :

శేషు అండ్ కో., తెనాలి.

రూ 1/-

మొదటి ముద్రణ : ఏప్రిల్, 1942.
రెండవ ముద్రణ (Enlarged) : జనవరి, 1946.

1,000 కాపీలు.

Permit No. G-75 of ' 45
ప్రభాత్ ప్రెస్, గుంటూరు.

గర్వభంగం

ఆరోజుల్ని నేనెలా మరచిపోగలను? సూర్యునితోపాటే మేల్కొని, ఏవిధమైన సమస్యతోనూ బుర్ర చెడగొట్టుకోకుండా, బాధ్యత తెలియని స్థితిలో స్కూలుకు వెళ్ళివచ్చే ఆ సరదాలన్నింటినీ అనుభవించటమే అప్పటి నా దినచర్య.

నేను చాలా అందమైనదాన్నని స్కూల్లోనూ, మా ఇరుగు పొరుగునా కూడా అనుకుంటూవుండేవాళ్ళు. క్లాసులో కూర్చున్నంతసేపూ కుర్రవాళ్ళ దృష్టి నాపైన ప్రత్యేకంగా కేంద్రీకరింపబడటం నాకు తెలుసు. దాదాపు అందరు మేష్టర్లూ ప్రత్యేకం ఇంగ్లీషు మేష్టరు ఏదో ఆశతో నావైపు దొంగ చూపులు చూస్తూ పాఠంకూడా సరిగ్గా చెప్పకపోవటం నేను ఎరుగుదును. సాయంత్రం స్కూలునుంచి ఇంటికి వచ్చేతోవలో ఎదురయ్యే పురుషులందరూ నన్ను పరీక్షగా చూడటం నాకు కొత్తగాదు. సాయింత్రం చల్లగాలిమేస్తూ మేడమీదికి వెళ్ళినప్పుడు గుంపులుగా కిందిరోడ్డుమీద పైదృష్టితో నడుస్తూ మా మేడచుట్టూ తిరిగే సౌందర్యారాధకులే నా సౌందర్యాన్ని నాకు, నన్ను తెలిసినవాళ్ళకూ వేయినోళ్ళ చాటుతున్నారు.

కాని ఇదంతా నాకు మహా చికాకుగా ఉండేది. నా వైపు ఆశగా చూసే వాళ్ళందర్నీ ఉరి తియ్యాలనిపించేది. కాస్త అందమైన యువతిమీదనే తమదృక్కుల్ని వృథాగా ప్రయోగించేవాళ్ల నీచత్వాన్ని అరికట్టించే ఉపాయం లేదా అనిపించేది. నాముందు తనుశక్తినిచూపించి నాదయకు పాత్రులయ్యేందుకు వారు చేసే పనుల్ని చూస్తే ఒళ్లు మండేది.

కొందరు మేస్టార్ని ఏడిపించి తమ "విట్టు" ను నాకు వ్యక్తీకరించాలని కుంటె, గుడ్డి ప్రశ్నలువేశి — దానికి ఘాటైన సమాధానాలు రాగానే తెల్ల మొగాల్తో కూలబడే వాళ్లు; ఇది చూస్తే నాకు నవ్వు ఆగేదికాదు.

ఇంతమంది మూర్ఖుల్ని చూసి ఒక్కొక్క సమయాన జాలి పడేదాన్ని. కాని ఎదుట వ్యక్తి సానుభూతిని అర్థం చేసుకో లేకా, తమ స్థితిని గుర్తించుకొని, తమకు తామే జాలిచూపు కొని, తమ ప్రవర్తనలో మార్పుకు ప్రయత్నించక పోవటం వీరిలో ప్రబలిన సద్గుణమని తెలిశాక — వీళ్ళందర్నీ ఆడించి ఏడిపించాలనిపించేది. నాకు ఏవేవో పేర్లుపెట్టి ఏడిపించాలని, ఈలలు వేసుకుంటూ ద్వంద్వార్థాల్లో తమ పాండిత్యాన్ని నాకు పరోక్షంలో ఉండి విన్పించాలని బయలుదేరిన వీళ్లను చూస్తే— వీళ్లతోపాటే చప్పట్లుకొట్టి, ఈలలువేస్తూ గోల చేసి వాళ్లకన్న నాలుగాకులు ఎక్కువే చదివేనని నిరూపించాలని ఉండేది; కాని ఆడదానికి ఎవ్వరూ ఇవ్వని, ఇవ్వలేని, హక్కుతో ఎదురు తిరగలేని హృదయంతో లేని సిగ్గును నటించుకుంటూ బలవంతాన కృత్రిమ వాతావరణానికి లొంగి పోవటం క్రమంగా అలవాటైపోయింది.

కొంటెతనానికి ఏకుగ్రాడి వేపయినా కాస్త కన్నెత్తి ఆశను నటిస్తూ చూశానా— ఇంక వాడిగతి ఆ పరమాత్ముడికే ఎరుక! నాపరోక్షంలో ఎన్ని బాధలు పడతాడో నాకు తెలియదుగాని, నా సమక్షంలో మాత్రం వాడు వేసే ఎత్తులూ, చూసే చూపులూ, చేసే చేతలూ,— నాకు మహా ఆనందంగా ఉండేవి. అప్పుడప్పుడు నా చిరునవ్వు మంచి ఇంజక్షనై పనిచేసేది! చిరునవ్వు విలువ లేనిది కనుక (నాదృష్టిలో) దాంతో ఇంత ఆనందాన్ని సంపాయించటం నాకు సరదా అయిపోయింది.

అద్దం లో నా ప్రతిబింబాన్ని చూసుకొని, అనేకులు యీ సౌందర్యమూర్తికోసం జపాలు చేస్తూ చస్తున్నారని తలుచుకున్నప్పుడు — నా ఆనందం వేయిరెట్లయి కన్పించేది! ఈ అందని అందం కోసం చెయ్యి జాపుతూన్న సౌందర్యారాధకులు లెక్కకు మిక్కుటంగా ఉన్నారన్న తలపు నాలోని గర్వాన్ని రెట్టించేది. సౌందర్యవతిగా జన్మించి ఇంతమంది ఆరాధకుల్ని సంపాయించ గలిగినందుకు చాల అదృష్టవంతురాల్నే! నాకంటి చూపుకే తహతహలాడేవాళ్ళు ఉన్నప్పుడు— నేను ఎంతమందికన్న గొప్పదాన్నో సులభంగా తెలిసిపోయింది......... ఐనా ఇంతమంది దృష్టి నామీద నిలపడం నాకు అప్పుడప్పుడు అసంతృప్తి కలిగించేది. పెద్దవాళ్ళతోనో, లేక హెడ్మాస్టరుతోనో చెప్పి యీ పోకిరాయిగాళ్లకు బుద్ధి చెప్పించాలనిపించేది. కాని ఇదేమంత గొప్ప విషయమని అందాకా పోనివ్వాలి? సిగ్గువిడిచి 'నన్ను ఇలా అంటున్నాడు; అలా అంటున్నాడు' అని ఎవరిమీదైనా రిపోర్టివ్వటంకూడా ఒకసమస్యేనాయె! అయినా ఈరకం జీవితం నాకు బాగా అలవాటై పోయింది. ఆ ఆనందాన్ని పాడుచేసుకోనటంకూడా నిజానికి నాకు ఇష్టంలేదు. ఆరాధకుల్ని వదిలించుకొని నేనుసాధించేది మాత్రం ఏమిటి? వాళ్ళలోలేని సంస్కారాన్ని నాలో ఉంచుకున్నాక, నాకు కలిగే అపాయంకూడా లేదనిపించింది. అసలు వీళ్లను ముప్ప

తిప్పలూ పెట్టి మూడు చెరువులనీళ్లు తాగించగల శ
నాలో ఉండగా ఇతరుల సహాయం మాత్రంనాకు దేనికి

2

క్రొత్త సంవత్సరంలో ఒక క్రొత్త కుర్రాడు మాక్లాసులో
జేరాడు. అతను ఏ ప్రాంతంనుంచి వచ్చాడో కాని-యీ క్లో
మూకలో పడాల్సినవాడుమాత్రం కాడని అతన్ని చూసి
మొట్టమొదటిక్షణాన్నే అనుకున్నాను. ఉడుకుమించిన బల
అతని ఆరోగ్యశరీరంలోని అన్ని దిశలనుంచీ కన్పిస్తూనేవుంది
ఆస్ఫురద్రూపిని చూడటంలో నేను చెప్పలేని ఆనందాన్ని
అనుభవించసాగాను.

అతని ముఖంలోకిచూస్తే 'అమాయకత్వం' అనే పదా
కున్న అర్థం వ్యక్తమౌతుంది. ఆజుట్టు ముఖంమీదికి పడ్డా
నిర్లక్ష్యంగా ఊరుకోవటం అతనికలవాటు. నవ్వుముఖంతో
క్లాసులో గోలేమీ చెయ్యకుండా కూర్చోవటాన్ని ఎక్క
నేర్చుకు వచ్చాడో? తన పెద్దకళ్ళకు చుట్టూ జరుగుతూన్న
వెధవ వేషాల్ని చూడటం పనికాదని అతని ప్రవర్తన ఒక
నాటిలోనే చెప్పింది. అంతమంది కొంటె వెధవల్లోనూ అతన
ఒక్కడే నన్ను చూసీ చూడనట్టుపోవటం నాకు కొంచె
కష్టాన్ని కలిగించింది. అతనికి నిగ్రహం ఉండవచ్చు; కా
దాన్ని బలవంతాన నాముందు ప్రదర్శించేందుకు వ్యర్థప్రయ
త్నం చేస్తూన్నట్టు నాకుతోచేది. సౌందర్యంముందు విధిగ
తలలొంచాల్సిన పురుషుల్లో ఇతనుజమకాడేమోననిపించింది

కాని నాముందు కూడా అంతేనా? నా మనోగర్వానికి అదొక చిన్న గాయాన్ని చేసినట్టు తరువాత తెలిసింది.

నాకు తోడుగా మాక్లాసులోవున్న మరిముగ్గురు విద్యార్థినులు, నాఅంత సౌందర్యవతులు కాకపోవటంచేత, విద్యార్థులు తమదృష్టిని నామీదనే కేంద్రీకరించటం వారిని అసూయాపరులుగాగా చేసింది......

"ఎలాగైనా అందమైనదానివి! నీకు కాకపోతే మాకు ఇంతమంది వెంటబడతారటలే——" అనేది ఒకతె.

"జయ చాల అదృష్టవంతురాలు; ఇంతమందిని ఆకర్షించటం మాటలేనా?" అనేది ఇంకొకతె.

"వాళ్లను ఏడిపించే నేర్పూ, కసి తీర్చుకునే చాకచక్యమూ జయలో ఉన్నాయ్!" అనేది వేరొకతె.

నా ఆనందమేమిటో కనిపెట్టినట్టు మాట్లాడే వీళ్ళు- ఆ క్రొత్తకుర్రాడు వచ్చిన పదిరోజులకల్లా తప్పనిసరిగా ప్లేట్లు మార్చారు.

"జయా! ఆ క్రొత్తగా వచ్చిన శివరావ్ మంచి అందగాడు-కదూ?" అన్నది ఒకతె. 'అందమంటే నీవొక్కతెదే సొత్తుగాదుసుమా' అన్నది ఎత్తిపొడుపును సూచిస్తూ.

"జయ ఆటలు అతనిముందు సాగవులే!" అన్నదిరెండో ఆమె, నన్ను కవ్విస్తూన్నట్టు.

"ఆకుర్రాణ్ని ఆకర్షించటంలోనే తెలుస్తుంది-జయ చాకచక్యం" అన్నది మూడోఆమె, నన్ను కార్యరంగానికి దూకమని సూచిస్తూ. వీళ్ళ మాటలధోరణి నాకు తలకాయ నొప్పిగా వుంది. అతన్ని ఆకర్షించటమేనా నా ఉద్యోగం?

నాకేం అవసరం ?

కాని ఆరాత్రి చదువుకున్నాక తీరిగ్గా పడుకుని - సాయిత్రం సఖులన్న మాటల్ని జ్ఞాపకం చేసుకున్నాను. నిజాని నా అదం అతనిముందు దమ్మిడీకికూడా మారటంలేదు. అందరిలాకాకుండా తప్పుకు తిరుగుతాడు. అతన్నికూడా కొంటెతనంతో ఆకర్షించి నాచుట్టూ తిప్పించుకోవటంలో ఎంత ఆనందమూ, తృప్తీవుంటుంది ! నా ఆటలేవీ ఈ ప్రవరుడిముందు సాగవని సఖులన్న మాటలు తప్పుగా వేలుపెట్టి చూపిననాడు, వారి ముఖభంగిమలు ఎలా వుంటై ? అతను మహా అందగాడట ! కావచ్చు - అందుకు నేనేం చేసేది ? ఐనా అతను ఎంత అందగాడైనా సరిగ్గా నేను తల్చుకుంటే మూడోనాటికల్లా ఈ మేడకింద రోడ్డుమీద దొర్లేటట్టు చెయ్యనూ ? బిక్క మొఖంతో, ఆశగా చూసుకుంటూ బెదురుగా అతను యీ రోడ్లవెంట తిరగటాన్ని ఊహించుకుని నవ్వుకున్నాను ! నిజంగా ఇదంతా చేస్తేమాత్రం ప్రమాదమేముందీ ? కుక్కల్లాగ నాచుట్టూ తిరుగుతూన్న వాళ్ళలో అతనూ ఒకడేననీ, సామాన్య మానవుడిలోవున్న వాంఛలు చావవనీ నా సఖులకు చూపి అతని అందానికి గర్వభంగంచేస్తే ఎంతతృప్తి ! నా అందానికిఎదురైన యీ చిన్నపరీక్షలో ఉత్తీర్ణురాలినవటం ఏమంత గొప్పవిషయం కాదని-నాకు నేనుగానూ, నాసఖులకూ వక్కాసారేవ్యక్తపరుస్తే ఎంత బాగుంటుందీ ! ఇదంతా జరిగేదాకా రెండోచెవిని వెయ్యగూడదనీ, మర్నాటి నుంచే కార్యరంగంలోకి దిగి-అతను మేడచుట్టూ ప్రదక్షిణాలు చేస్తుండగా నాసఖులకు చూపి-వారితోపాటే తృప్తికరంగా కిలకిలా నవ్వాలనే నిశ్చయానికి వచ్చాను.

3

మర్నాడు స్కూల్లో అతను నా దారికి ఎదురవగానే అతనికోసం బాధపడుతున్నట్టుగా ఒళ్ళు తిప్పుకొని- అంతవరకూ ఏపురుషుడికీ చూపని నామధురమైన చిరునవ్వును ప్రదర్శించాను. అతను కనుబొమల్ని చిట్లించి చూసీచూడనట్టుగా తనదారిని వెళ్ళిపొయ్యాడు. అతని నిర్లక్ష్యత నాకు ఒళ్ళు మండించి, నాపట్టుదలను రెండింతలుగా చేసింది. అతన్ని ఆకర్షించలేకపోతే నేనెందుకూ పనికిరాననుకున్నాను.

ఆరోజల్లా అతను నావైపు చూసినప్పుడల్లా- ధైర్యంచేసి పురుషుణ్ణి ఆకర్షించేందుకు స్త్రీ విడిచే అస్త్రాలన్నింటినీ విడుస్తూనే ఉన్నాను. కాని అతనిలోమాత్రం నేనుచూడదగినంత చలనం కన్పించలేదు. నాశక్తిమీద నాకే కొద్ది అధైర్యం కలిగింది. కాని అతనిమీద నాకు వచ్చిన కోపమంతా నన్ను ఈ సమస్యా పరిష్కారంలో ఇంకా ముందుకు సాగమని ప్రోత్సహించింది.

సాయిత్రం ఇలాటి ఆలోచనల్తోనే ఇంటికి వచ్చాను. మామూలుగా మేడమీదకు వెళ్ళిన అరగంటకల్లా ఆ రోడ్డువెంట నాకోసం నడిచేవాళ్ళల్లో అతనుకూడా ఒకడయ్యాడని తెలిసేటప్పటికి- నా అందం యొక్క విలువ అర్థమైంది. ఎంత మొండికేసినా చివరకు నాపాదాలముందు మోకరింపజేసే

నాశక్తి ఇతనిదగ్గరమాత్రం ఎందుకు వృథా అవుతోంది? గర్వంతోకూడిన సంతోషంతో నాహృదయం నిండిపోయింది.

అతను రెండు మూడుసార్లు అటూ, ఇటూ పైకిచూస్తూ తిరిగాడు. నేను నవ్వి అతన్ని మరీ కవ్వించాను. నా నవ్వుకు అతను నవ్వుపూర్వకంగా జవాబైతే ఇవ్వలేదు కాని, చూపుల్లో తనఆశనంతట్నీ ఇముడ్చుతున్నట్టు నాకుతోచింది. మామూలు పురుషిడికన్న నిర్లక్ష్యత కొంచం ఎక్కువమోతాదులో అతనిలో ఉందని తెలిసిన నాకు— ఇంతతో వదుత్తే అతను నిరాశపడి తిరిగి స్వైరప్రదక్షిణాలు చేస్తాడో మానుతాడో అనే అనుమానం వచ్చింది. వెంటనే మేడదిగి మెల్లిగా దొడ్డిగుమ్మందగ్గరకువెళ్ళి నిలబడ్డాను. అతనుకూడా దారి మార్చి ఆవైపు రాసాగాడు.

కుర్రాళ్ళందరూ ఇంతవరకు తమ డ్యూటీని నిర్వర్తించి, మామూలు నిట్టూర్పులతో, మరొక సాయంత్రం తమ విఫల యత్నంతో గడచిపోయిందని తెలుసుకుంటూ కొంపలు జేరారు. సూర్యాస్తమయమైనా ఇంకా కొద్ది వెలుగు భూమాతను ఆవరించుకు కూర్చుంది. ఆ వీధిని జనసంచారం లేకపోవటంకూడా నా ధైర్యాన్ని పోత్సహించింది.

అతను నాదగ్గరకు వస్తూనే 'ఏం?' అన్నట్టు కనుబొమల్ని ఎగరేశాడు. అతన్ని ఇంత సమీపంలో ఇదివరకు నేను చూడలేదు. నిజంగా చాల అందమైనవాడు! అతని కళ్ళలోని వెలుగు సహజంగా ఎక్కువమంది స్త్రీలను ఆకర్షిస్తుందనేందుకు సందేహంలేదు. అతనిచూపులో ఎంతో పరిచయం స్ఫురిస్తోంది. అమాయకంగా అతన్నిచూస్తూ నిలబడి పోయ్యాను.

నాకు రెండుగజాల దూరంలో నిలబడి, అటూ ఇటూ కూడా చూడకుండానే, "ఎప్పుడురాను?" అన్నాడు.

నాకు ఒళ్ళు మండింది. ఇంత ధైర్యంచేసి నాలాటికన్యతో మాట్లాడగలిగే కుర్రాడు మా హైస్కూలు మొత్తంమీదనే లేడు! మా ఇంటిదగ్గర-నున్న-ముందువెనుకలు ఆలోచించకుండానే ఇంత ప్రశ్న వేశాడంటే ఆశ్చర్యమే అయింది! అసలు అతన్ని బొట్టూ కాటికాపెట్టి పిలిచిందెవరు? నేనేదో అపరాధంచేసి తనకు లొంగినట్టుగా మాట్లాడాడు! బహుశా అది నా ఆకర్షణలోని ఆశా జ్యోతి అయివుంటుంది; కాని నాకు ఇదెంత అవమానం!

అతనికి సమాధానం చెప్పేందుకు కొన్నిక్షణాల ఆలోచన సాగింది. ఇంత జబర్దస్తీగా ప్రవర్తించిన ఇతనికి మంచి శిక్ష విధించాలనుకున్నాను. చూసి నవ్వినంతమాత్రాన నాలాటి ఏ గౌరవ కుటుంబానికి చెందిన స్త్రీ వెంటా పడకుండా ఉండేట్టు—రెండోవ్యక్తికి తెలియకుండా, ముప్పతిప్పలూపెట్టి మెత్తని చెప్పుతో కొట్టినట్టు చెయ్యాలనిపించింది. తను అందగాడనీ, నాలాంటి వాళ్ళను ఆకర్షించగలిగాననీ అనుకుంటున్నాడు కాబోలు! నేను ఇంకా కొంచెం కొంటెగా ప్రవర్తిస్తేనేగాని అతనికి తగిన గుణపాఠాన్ని బోధించలేను!

అన్నాను: "రాత్రి పన్నెండింటికి—"

ఇంకేమీ మాట్లాడకుండానే అతను వెళ్లిపోయ్యాడు. ఎక్కడికి రమ్మన్నానని అర్థం తీసుకొని ఉంటాడు? అసలు నా సమాధానానికి నా ఎదుటనే సంతోషంతో ఎగిరి గంతే

స్తాడనుకున్నాను. చాలా మామూలు ధోరణినే వ్యక్తపరిచాడు. 'నిగ్రహం' అనేదికూడా ఒక్కొక్కసమయాన బైటపడుతూంటుంది కాబోలు! కాస్త ఆలోచించాక ఇదంత గొప్ప విషయంగా తోచలేదు. ఎందుకంటే—నిజంగా వచ్చేవాడు, రాదల్చుకున్న వాడు— "ఎక్కడికి రాను? మీ వాళ్ళుండరా? ఎట్లా రాను? సదుపాయాలేంటి?" వగైరా ప్రశ్నల్ని వేసేవాడు. అతని మొహం—ఎక్కడికని వస్తాడు? ఎన్ని గుండెల్తో అతను కులీనుల ఇంటిచుట్టూ అర్ధరాత్రి గస్తీతిరుగుతాడు? ఒకవేళ తెల్లారేదాకా, ఆమంచులో నక్షత్రాలు మాత్రమే తోడుగా జాగారం చేసినా—దాసీదివచ్చి అతని ముఖాన పేడనీళ్లు చల్లాల్సిందే కాని, మరెవ్వరూ అతని కంటపడరని నాకు గ్యారంటీగా తెలుసు. నిజంగానాపతకమే పారినట్టయితే—ఇతరకుర్రాళ్ళకు ఒక్క పగటిపనీ, ఇతనికిమాత్రం ప్రత్యేకంగా పగలూ రాత్రీ కూడా పని కల్పించినదాన్నవుతాను. మొదట నిర్లక్ష్యంగానూ తరువాతజబర్దస్తీగానూ ప్రవర్తించినందుకు బలేశిక్షలు! అట్లా అయితేనేగాని పునాదికదిలి, ఇకముందు రోమాన్సు మాటైనా తలపెట్టకుండా, ఇలాటి వ్యవహారాల్లోకి దిగడు! నిజంగా నా తెలివితేటలకు నేనే గర్వపడ్డాను. ఇతరుల సహాయాన్ని అపేక్షించి మాత్రం ఇంతకన్న విధించే శిక్ష ఉండదు. రేపు ఇదంతా సఖులతో చేస్తే — వాళ్లేకాదు—ఐదేళ్ళ కుర్రాడిదగ్గర్నుంచి అతని చెవులకు తాటాకులుకట్టి గోలచెయ్యరూ? బలేపని!

4

జోరున వర్షం కురుస్తోంది. అసలే చీకటిరాత్రికి మబ్బులు కూడా తోడై భయంకరమైన కటికచీకటిగా చేసింది. ఆ ఉరుములూ — మెరుపులూ — వాటినిగురించి ఆలోచించేవాళ్ళకు వింత వింత అభిప్రాయాల్ని ఇస్తున్నాయ్. రివ్వున వీచే చలిగాలి పై రెక్కలుమాత్రమే తెరిచివున్న కిటికీచువ్వల్ని శబ్దంతో తోసుకొచ్చి గదిలోని వాతావరణాన్ని చల్లగా మార్చేస్తోంది. నా చదువుకుగాను ప్రత్యేకింపబడ్డ మేడమీది గదిలో పడుకుని—గొంతువరకూ వెచ్చని రగ్గు కప్పుకొని—ఒక చేతిలో ఉన్న పుస్తకాన్ని చదువసాగాను. ఆ వాతావరణానికి హృదయవేదనల్ని కడిగేసేశక్తి ఉన్నట్టుగా తోచింది. చదువు మధ్యలో ఒకటిరెండుసార్లు అతని సంగతి జ్ఞాపకం వచ్చింది. కాని ప్రాముఖ్యత వహించకుండానే నన్ను నవ్వించి ఊరుకుంది.

ఎప్పుడు నిద్రపట్టిందో తెలియదు. ఏదో చల్లనివస్తువు నా చెంపల్ని తాకేదాకా తెలివి రాలేదు. ఒక్కసారిగా ఉలిక్కిపడి దెయ్యమో, భూతమో ననుకుంటూ తుళ్ళిపడి కళ్లు తెరచాను. ఎదుట తడిబట్టల్తో అతను నిలబడి ఉన్నాడు. భయము, ఆశ్చర్యము నన్ను ఆవరించినయ్. ఏంచెయ్యాలో తోచలేదు. ఇంకొక సహాయంకోసం కేక వేద్దామనుకున్నాను; కాని నోరాడలేదు. అతని కళ్ళల్లోకి చూసేటప్పటికి నాలో మేల్కొన్నశక్తులు వెనుకంజవేయసాగాయి.

"మంచి మర్యాదస్తురాలివి! రమ్మని పడి నిద్రపోవటం

నేర్పుతుంటే ఎట్లా?" ఆ కంఠంలో చలనం యేమీ లేదు
కాస్తబైటికి వెళ్తే చలితో ఒణుకుతూ మాట్లాడాల్సి
వస్తుంది కాని, అతనిలో ఆ వాతావరణం మార్పును తేలే
పోయింది.

నేను రమ్మన్నానేకాని నిజంగా వస్తాడని స్వప్నంలోకూడా
అనుకో లేదు. ఈ భయంకరమైన చీకటినీ, మానవుడు
సహించలేనంత చలినీకూడా లెక్కచెయ్యకుండా ఓపిగ్గా నా
కోసం వచ్చాడు! నన్ను నేను కొన్ని క్షణాలవరకూ గుర్తించ
లేక పోయ్యాను.

నాకు ఎదురుగాఉన్న 'బిగ్ బెన్' టిక్ టిక్ మంటూ రాత్రి
ఒంటిగంట అవుతోందని చెప్తోంది. ఈ అర్థరాత్రి మేడమీద
ఒంటరిగా నిద్రిస్తున్న నాగదిలోకి ప్రవేశించాడు! దొంగ
లంటే ఎరుగని నేను – యీదొంగను చూశాక – వారు
ఎంత భయాన్ని మనకోసం మూటకట్టుకు వస్తారో తెలి
సింది! ఒక్కసారిగా లేచి కూర్చున్నాను. రాత్రి చదువు
తూండగానే రొమ్ములమీదపడి నిద్రిస్తున్న పుస్తకం కింద
పడింది; ఎలక్ట్రిక్ లైటుమాత్రం 'నన్ను ఆర్పుతే నీకేం
వస్తుంది?' అన్నట్లు రాత్రినుంచీ భీష్మించుకు కూర్చుంది.

ఏదో కొంటెతనానికని చేసింది – ఎంత ప్రమాదమైంది!
పురుషునిగాలి ఎరుగని నాగదిలోకి మొట్టమొదటి మగవాడై
ప్రవేశించిన ఇతన్ని ఎవరైనా చూస్తే–నాకులీనతకూ, గౌర
వానికీ, కన్యాత్వానికీ తీరనికళంకం ఏర్పడదూ? వెంటనే వెళ్ళి
పొమ్మని ఆజ్ఞాపిద్దామనిపించిది. ఒక్కసారి అతనివైపు
చూశాను. పైనుంచి కిందిదాకా నీరు కారుతున్న శరీరాన్ని

డా లెక్క చెయ్యకుండా – నవ్వుతున్నాడు – ఆ నవ్వే
న్నింతదూరమూ లాక్కొచ్చింది; ఇంకెంతదూరం తీసు
తుందో? నాగదినంతట్నీ స్నానం చేయిస్తాడేమో?

చిన్న జల్లుకూడా గొడుగులేందే బైటికి రాలేనని దద్ద
మ్మల్లో ఒకడేమోనని భ్రమపడ్డాను. ఎంత ఆశతో నాకోసం
ంతదూరం వచ్చాడు! నేనొక్కతెనే ఇక్కడుంటానని అతని
ల్లా తెలుసు? కింద ఫారాయిచ్చే రహీముా, పరాయిమనిషి
క్కాన్ని చవిచూసేందుకు ఉవ్విళ్ళూరే జానీకుక్కా – ఇతన్ని
లావదిలేరు? మెట్లగదిలో నాన్న గుర్రుపెట్టి నిద్రపోతూండగా
తను అక్కణ్ణుంచి వచ్చివుంటాడంటే ఎట్లా నమ్మను?
ఆకాశంమీంచి ఊడిపడలేదుకదా? గ్రీసుకథల్లో చదివే కీలు
గుర్రపు కథానాయకుడు గుర్తొచ్చాడు!

సిగ్గుతో కుంగిపోతూ అతని ఎదుట నిలబడి ఒణుకుతూన్న
కంఠంతో మెల్లిగా అన్నాను : "నన్ను క్షమించి... వెళ్ళి
పోండి—"

"వెళ్ళేవాణ్ణి ఎందుకు వస్తాననుకున్నావ్ ? కాస్తతలుపు
గడియవేసుకుని నిద్రపోవటమైనా నేర్చుకోకపోతే ఏరాత్రో
నాబోటివాడెవడో నిన్ను అమాంతంగా మంచతోసహా
ఎత్తుకుపోగలడు! కింద మీకుక్క నాపంచలో సగభాగాన్ని
పొట్టను పెట్టుకుంది; దానికి ఇంత అన్నం వెయ్యటమూ,
అతిథుల్ని సత్కరించటమూ నేర్పు. రమ్మన్నదానివి నిచ్చె
నా వేశావా? పంపుగొట్టంమీంచిపాకి రావాల్సివచ్చింది."
నవ్వుతున్నాడు!

నిజమా? ప్రేమ పేరుతో కబుర్లుచెప్పే ప్రియుడు కాడు!

నిజమైన అగ్నిపరీక్షలో ఉత్తీర్ణుడై ప్రాణాల్నికూడా లెక్క
చెయ్యకుండా నాకోసమైవచ్చాడు! ప్రియురాలు గదిలో
ఆమె అంతట ఆమేవచ్చి, "నేను నీకోసం వచ్చాను. నన్ను
అనుభవించి, మీరు ఆనందించండి" అని చెయ్యిపట్టుకు
దాకా, ఊపిరికూడా సరిగ్గా పీల్చని దద్దమ్మలు, సిగ్గుపేరుతో
చీదరతలను వంచి స్త్రీచేత ప్రేమింపబడాలనే మూర్ఖులూ
ఇతన్ని ఆదర్శంగా తీసుకోరాదా అనిపించింది!

ఒక్కమాటతో ఇంతక్రియజరుగుతూంటే కాని-మాట
విలువ తెలియదు! నా కన్యాత్వమూ, అపరిచితుడికి అ
రాత్రివేళ ఆశ్రయమివ్వటమూ మొదలైన విషయాలు జ్ఞా
కం వస్తూంటే అంతులేని దుఃఖం పొంగి పొరలుతోంది. కా
అతనివైపునూ స్తే-'నాకష్టానికి ప్రతిఫలం!' అని దబాయిం
అడుగుతూన్నట్టుంది. నాకోసం, ఇంత త్యాగంచేసినవా
నోరారా ఎలా పొమ్మనగలను? విశాలమైన అతని ఫా
భాగంమీద తడిసిన జుట్టు నాట్యం చేస్తూండగా- అతన
విగ్రహంలాగ నాముందు నిలబడివుంటే, ఏమీ చేతకానిదా
లాగ చూస్తూ ఊరుకోవటమేనా నేను చెయ్యగలిగింది?

తుండుగుడ్డ అందిచ్చి, "ముందు ఒళ్ళు తుడుచుకోండి,
అన్నాను.

అతన్ని చూస్తూంటే హృదయం భరించలేనంత సంతో
షంతో నిండిపోయింది. నాలాటి యువతి జీవితానికి ప్రత్యే
కపు ఆనందాన్ని చ్చేందుకు ఒక యువకుడు చాల అవసరమ
పిస్తోంది. కాని నేనుకోరగలవాడు యీ క్షణంవరకూ నా
ఎదురవలేదు, మొరిగేకుక్క కరవదన్నట్టు ప్రదక్షిణాలుచేసి

కులలువేసి, గోదురుకప్పల్లాగు నోళ్ళు తెరిచిగార్దభస్వరాల్తో
పాటలుపాడే వేళవాయిల మధ్యనుంచి యీనాచిన్న నాయ
కుణ్ణి ఏరుకోవటంలో నాబుద్ధికుశలత తప్పుదారిని నడవలేదు!
నిండుకుండలాగు తొణకకుండా కార్యసాఫల్యతకు ఎంత నిశ్శ
బ్దంగా ప్రయత్నించాడు! ఇంత సాహసంగల ఆదర్శప్రియుడు
దొరుకుతాడనుకోలేదు!

నాన్న ఇస్త్రీ పంచను తీసి అందిస్తూ, "ఇది కట్టుకోండి"
అన్నాను; అతిథి సత్కారాన్ని నాకెవరో చెవులో చెప్తూన్న
ట్టుగా తోచింది...

ఎంత స్వైరద్రూపి! నాస్నేహితురాళ్లు నన్ను స్వైరైన
మనిషి వేపుకే కవ్వించారు! ఎవరైనా చూసి పోతారేమో
ననే భయం నాలో లేకపోలేదు...కాని నాకోసం ఇంత
త్యాగం చేసిన వ్యక్తికోసం ఆకాస్తభయాన్నీ పోగొట్టుకోక
తప్పిందికాదు. శీలానికోసం పాకులాడేవాళ్ళల్లో అనుకో
కుండా, ఇతర్లు కళ్ళపడేందుకు వీల్లేని, ఇతర అపాయాలు
సపాలు కాని-ఇలాటి స్థలాల్లో ఇంత అందమైనవాడు కన్పిస్తే
ఎవరు విడిచిపెడతారో ననిపిస్తోంది. అతన్ని చూస్తూంటే
ఇదివరకు నేను ఎరుగని కోర్కెలు గుంపులు గుంపులుగా
నాలో పనిచేస్తున్నై. నాయువ్వనము, నిగ్రహంతో బలవం
తాన తొక్కిపెట్టుకున్న వాంఛలూ తిరగబడుతున్నయ్.
శీలానికి యీరాత్రి రక్షరేకుగా నిలబడతానని ప్రబల వాగ్దా
నాన్ని ఇస్తోంది.

నాన్న చొక్కాకూడా అతని శరీరం మీదికి వెళ్ళింది.
ఎక్కువైన చేతుల్ని నాకు చూపుతూ నవ్వాడు; నేనూ

నవ్వాను—ఏ అవస్థాపడకుండానే ఆనందం దానంతట అది ఎంత అదృష్టవంతులకైనా ఒళ్ళో పడదనిపిస్తోంది.

నిజానికి ఒక అపరిచితుడుతో ఒకరాత్రిని ఒక్క గది లోనే గడపటం ఆశ్చర్యమే! కాని నేను అనుకుంటాను— వివాహితలు శోభనం నాటిరాత్రి) ఇదివరకు తాము ఎరుగని భర్తలనే అపరిచిత ప్రియులతో రాత్రి సౌఖ్యాన్ని అనుభ వించటానికీ, దీనికి ఏమీ భేదం లేదని! అయాచిత ఆనందం ఇంకా కొద్ది క్షణాల్లోనే వస్తోందని తోచినప్పుడు – ఆశ ఒక పెద్ద కెరటం లాగు ఎగురుతోంది.

పొడిబట్టల్ని ధరించటం పూర్తయాక నావైపు ప్రశ్నా ర్థకంగా చూచాడు అతను తన శపథాన్ని తీర్చుకున్నాడు; ఇక నావంతే మిగిలింది...“నీకేమీ భయంలేదు” అని చెప్ప లేక గది తలుపు గడివెయ్యటంతో సూచించాను.

తన చల్లనిచేతిని నామెడచుట్టూ వేశాడు. నేను సిగ్గుతో కుంగిపోయ్యాను – నాయవ్వనం మీద కావాలని ఇతరుడికి అధికారాన్ని ఇస్తున్నాను.

“ ఎంత చల్లగా వుందీ ! ” అన్నాను.

“ అవును. పదింటికల్లా ఆవలింతల్తో, చదువుతూన్న పుస్త కాన్నీ, వెలుగుతూన్న లైటునూ, దగ్గరగా వేసివున్న గది తలుపునూకూడా మరచిపోయి, వెచ్చని రగ్గులో శరీరానికి కృత్రిమ ఉష్ణాన్ని ఇచ్చుకుంటూ – ఉల్లాసంగా, ఏమీ కష్ట పడకుండా, కాళ్ళ దగ్గరకు వచ్చిన ప్రియునిలోని లోపాన్ని కనిపెట్టటంలో వింతేముందీ ?” చాలా సిగ్గుపడ్డాను. కష్టపడ్డ వ్యక్తిఫలితాన్ని అనుభవించబోతున్నాను కాబోలు !

పురుషస్పర్శలో ప్రప్రథమాన స్త్రీ అనుభవించే మాధు ర్యం తెలుస్తోంది.

“ఎందుకూ అలాచూస్తావ్ ? ” అన్నాడు, నాశక్తుల్ని కట్టేసి నన్ను, నాలాటి గడుసుదాన్ని చేతుల్లో ఇరికించుకో గలిగిన తను !

“ ఇక్కడికి ఏలావచ్చారు ? ” అన్నాను.

“నాకు కాళ్ళులేవూ ? నేను మగవాణ్ని కాదూ ?” అవును. ఈ మాటను నిజంగా అనగలిగిన మగవాళ్ళెంత మంది ఉన్నారు ? కాస్త చీకట్లో బ్యాటరీలైటులేందే బైటికి వెళ్ళేందుకు భయపడేరకం మనుష్యుల్లో ఇతను నాకు లభిం చటం చాల అదృష్టం !

“ ఇక్కడ ఉంటానని ఎవరుచెప్పారు ? ”అన్నాను, ఎలా రాగలిగాడా అన్న ఆశ్చర్యం నన్నింకా వదలక.

“ఎవరుచెప్పాలీ ? వారంరోజుల్నుంచి ప్రతిరాత్రీ ఇటు వెళ్తూంటే – రెండు గంటలకైనా లైటు ఆర్పకుండా నీలాటి సోమరిపిల్ల గదిలోకాకపోతే ఇంకొకరిగదిలో ఎలావుంటుందీ? ఆ మునిసిపాలిటీవాళ్ళకు లైట్లఖర్చుకింద నువ్వు ఎందుకూ అంతడబ్బు చెల్లించటం ?” నవ్వాడు; నా తెలివితక్కువల్ని వేలెత్తి చూపుతున్నా నాకు ఆనందమే అయింది. నా ఉష్ణ శరీరం అప్పటికే అతని శీతల శరీరానికి కొంతవరకూ తన పోలికల్ని ఇస్తోంది.

ఒక మొండిగోడను పరీక్షగా అడ్డంపెడితే నూటికి నూరు మంది, ప్రియులనే పేరు చెలాయించుకునే ధీరులు పప్పులో కాలువేస్తారు; ఇంతపెద్ద మేడను ఎగబాకివచ్చాడు! దొంగ

దాహాల్లో అండదై వేసిన చెయ్యి అయినా ఇంత ధైర్యంగా ప్రవ స్తాడనుకోను! అనుకుంటాను—ధనధాన్య చౌర్యాలకన్న యౌవనపు చౌర్యం మానవుడి గొప్ప విషమ పరీక్షలో ఎదురౌతుందని.

మూండేళ్లు ఎవరికీ అందకుండా దాచుకుంటున్న నా పెదవుల్ని మొట్టమొదటి వాడై ముద్దాడాడు... ఆ అనుభవం నేను ఊహించలేనంత ఆనందానికి దారితీసింది. నాకన్యాత్వాన్ని మలినపరిచేందుకు వచ్చిన వ్యక్తిని ఎలాగౌరవించాలో నాకు తెలియదు; కాని అతను అవన్నీ నేర్చుకునే వచ్చాడనుకుంటాను.

అతని కళ్ళను చూసి లొంగకుండా ఎలాపోట్లాడగలను? అతని బాహువుల్లో చిక్కుకున్నాక—నాబలాన్ని ఉపయోగించుకుని, ఇవతల పడిమాత్రం నేను సాధించేదేమిటి? ఇలాంటి యువకుల్ని పోల్చుకోలేక ఇదివరకు వృథాచేసుకొన్న రాత్రుల సంఖ్య జ్ఞాపకం వస్తోంది. బైట ఉరుములు పరాకు తెల్పుతోన్నాయ్. నాశరీరంమీద సర్వాధికారాన్ని యీరాత్రి సంపాదించుకున్న అతను అన్నాడు. “చిన్న ఓణీల చాటున నీ యౌవనాన్ని ఇంకెన్నాళ్లు దాచుకుంటావ్?”

ఎంతరసికుడు! ప్రకృతి శక్తుల్ని పట్టుబలవంతాన కృత్రిమ మార్గాల్లో దాచుకునేందుకు ప్రయత్నిస్తున్న నామూర్ఖత్వానికి జాలి చూపుతున్నాడు! నాలాంటి యువతిరహస్యాల్ని తను ఎరిగినట్టుగా ప్రవర్తించటం లోగల హేళనను సూచిస్తున్నాడు...పదహారు సంవత్సరాలు వచ్చినా, ఇంకా చిన్నపిల్లలాగ ఓణీలతోనే కాలం గడపాలనే నాకుతూహల

మంతా అతని మాటల్తో మాయమైంది. నానాయకుడికి తగ్గ నాయికని ఒక్కసారిగా అయి తీరాలనే అభిలాష గాఢంగా పనిచేసింది! నా స్త్రీత్వమంతా ఒక్కసారిగా జ్ఞాపకం వచ్చింది.

“ఇంకా సిగ్గుపడుతూ, భయపడుతూ, ఇల్లా రేపటి కానన్ను ఉడికించి, ఇల్లా రాక మెల్లిగా సాగనంపుతావా?” అన్నాడు. కోర్కెయొక్క శక్తిని తెలిపాడు. అందమైన దాన్నే కాబోలు! ఐనా అడిగాను: “మీకు బాగున్నానా?” నవ్వాడు; నాఅమాయకత్వానికి సానుభూతిగానేమో?

“ఎంత బాగుండకపోతే-యీ రాత్రి నన్ను వానలో, మేడలు దూకించగలుగుతావు?” ఎంతగర్వపడ్డాను! అతని నోటి వెంట నా సౌందర్యాన్ని గూర్చి విన్నాక—నాకన్న సౌందర్యవతులు అనబడేవాళ్ళు ఎల్లా వుంటారో కనిపిస్తోంది!

గడియారం రెండు దాటుతోంది. అవును; రాత్రినాకోసం ఎందుకు ఆగుతుంది? నిగ్రహం పేరిట వాంఛల్ని చంపుకోవటం క్రూరమేననిపిస్తోంది. అతన్ని ఎంతశక్తితో ఆకర్షించానో, ఎంతగా ఈ రాత్రి కష్టపెట్టానో — అంత ఫలితమూ ఇచ్చితీరాలి. నాకోసం అతనెంతో కొరివిపెట్టి నెత్తి గోక్కున్నట్టయినా నాకు విచారం లేదు. ఎందుకంటే సమర్థమైన బాహువులక్రింద దాగటం ప్రకృతినేర్పిన పాఠమేకనుక!

ఇన్నాళ్ళూ నేను ఎవరికీ అందకుండా దాచుకొని, అనేక మందిని ఆశతో ఏడిపించ గలుగుతూన్న – యౌవనాన్ని మొట్టమొదటిసారి అతనికి అర్పించవలసి వచ్చింది. ఆ రాత్రి మొట్టమొదటిసారిగా అతను నా పక్కలోని సగభాగానికి

అర్హుడని నిరూపించి, నాకుపూర్తిగా బోధపడేట్టు చేశాడు.

తెల్లార వస్తోంది. అలసిన ఆతనిముఖాన్ని నా నుండి వేరు చేసుకోలేకపోతున్నాను. రాత్రి వీచిన చలిగాలిలోని విలువ అతని కౌగిట్లో ఉంటేనే కాని బోధపడలేదు. 'పాపం' అనబడే దానికి ఎదురీతలోగల మాధుర్యం అర్థమైంది.

"సరే. వెళ్తాను... రేపట్నుంచీకూడా ఇంత అవస్థ పడ మంటావా?" అన్నాడు.

నేను అతని రొమ్ముమీద తల ఆనిస్తూ మెల్లిగా "పడతారా?" అన్నాను.

"ఆఁ-నువ్వు నడిసముద్రాల్లో మేడకట్టుకు కూర్చునా వస్తాను. దూరాన ఉండి నాచేత ఫీట్సుచేయించిన నువ్వు నేను కోరిన ఆనందాన్నిచ్చాక ఇంకేంతైనా చేయించగలవు. ప్రాణగండమైన సంకట్టి దూకుతాను."

నాకోసం ప్రాణాన్ని ఒడ్డే వ్యక్తి! నావాడు అనుకోన అతన్ని, యీ రాత్రి ఎందుకు సృష్టింపబడ్డదో నా వ్యక్తపరచిన, ఆ అందగాణ్ని అనస్థల పాలుచెయ్య గలనా? నన తృప్తి—నాతృప్తిగా చెయ్యగలవానికి, ఒక సారి లొంగిపోయ్యాక తిరుగుబాటుచేసి కష్టపెట్టనా?

అన్నాను: "అక్కర్లేదు. అట్లాంటి ఆఘాయిత్యాలు చెయ్యబోకండి. మా నాన్నగారితో చెప్పి ఏదో సదుపాయాన్ని చేస్తాను-"

తల తిప్పి వెళ్ళిపోయ్యాడు. తెల్లవారింది. రాత్రి నిద్ర లేకుండా అనుభవించిన సౌఖ్యాన్ని తలుచుకుంటూ అద్దంలో చూసుకున్నాను. నలిగిన శరీరకాంతితో, బడలికతోకూడిన ముఖమూ, చెల్లాచెదరైన కురులూ, ఎర్రపడ్డ చెక్కిళ్ళూ, చూసేందుకు నాకే ముచ్చటగా ఉన్నయ్.

ఆ మర్నాడు, అతను మా నాన్న దుస్తులతోనూ, నేను ధైర్యంతోను స్కూలుకు వెళ్లాం. కాని ఆదుస్తుల మార్పులో గల కీలకాన్ని గ్రహించగల వాళ్లు ఆస్కూల్లో ఎవరున్నారు?

నాకు రాత్రి గర్వభంగమే అయింది. నన్ను జయించగల వ్యక్తి ఎదురయ్యాడు. కాని గర్వం అనేదానికూడా మితిలేక పోతే అది ఆనందాన్ని ఇవ్వలేదేమో?

ఆనాటినుంచీ ఏ కుర్రాణ్ణీ ఏడిపించదలచుకోలేదు. అసలు అనర్హులైన ఈ కుంకల్నందరినీ నా చుట్టూ తిప్పుకోవటం-నన్ను నేను తక్కువచేసుకున్నట్లుగానే భావించాను.

సంవత్సరం ఆఖరిదాకా నా సఖులు "జయకు అతనెక్కడ అందుతాడే?" అంటూనే ఉన్నారు.

'ఒక్క రాత్రి మీకళ్ళపడితే జయ చలాయించే అధికారం వ్యర్థమౌతుంది. జయకు అపజయం లేదు' అనుకుంటూ వారిమాటల్ని అంగీకరించినట్టుగానే నటించి, తలతిప్పి నవ్వే దాన్ని.

మొత్తంమీద ఆసంవత్సరం స్కూల్ ఫైనల్ క్లాసులో ఇద్దరమూ తప్పి కూర్చున్నాము. కాని ఆరాత్రులన్నింటినీ వృథా పోనివ్వకుండా, వేరొక చదువు చదవటంలో ఒకరని ఉంచిన చెయ్యి ఇంకొకరిది అవటంవల్ల-వెధవపరీక్ష పోయినందుకుమాత్రం విచారించలేదు!

— సెప్టెంబరు, 1941.

కథకుడు

తన ఏ విషయంలో గర్వపడాల్సింది యేమైనా వుంటే — అది శ్రీపతి కథకుడుగా సంపాయించుకొన్న పేరు మాత్రమే. గత ఆరు సంవత్సరాలకృషి ప్రజల పొగడ్తలరూపంలో దేశమంతటా వెదజల్లబడ్డది. తన కథ ప్రచురితమైననాడు తనను కొద్దో గొప్పో ఎరిగిన వాళ్ళందరూ ఎదురై "మీ కథ చాలా బావుంది—" అని చిరునవ్వుతో కూడిన అభిప్రాయాన్ని జారీచేస్తారు. ఒకళ్ళిద్దరు మరికొంత అదనపు ఓపికతో తన కళాభిరుచిని అదేపనిగా స్తుతిస్తూ రెండు మూడు రోజులు వెంటపడ్డారు. కాని, కనీసం కాఫీడబ్బులయినా గిట్టుపాటు కాకపోవటంవల్ల త్వరగానే మెల్లగా నిష్క్రమించారు.

సంపాదకులు సయితం తన కథలు బాగున్నాయంటారు. మరికొన్నింటికి ఎదురుచూస్తున్నామంటారు. ఎంతవాడినా ఖర్చవని పదజాలంతో తనను మెచ్చుకుంటారు. దేశంలోని వివిధ ప్రాంతాలలోని పాఠకులు పోస్టుద్వారా తనను మెచ్చుకోవటమే—తన పేరుకు ప్రబల నిదర్శనం.

బీదరికసమస్య ఒక్కటే తనకళాభివృద్ధికి పెట్టని ఆనకట్ట. ఉన్నతభావాల్తో రచనను సాగిస్తూన్న సమయంలో గృహిణి ఇంట్లోకి కావల్సిన సరుకుల జాబితాను-వంటింట్లోంచి [illegible] పెడుతుంది; ఇక కలం ముందుకు సాగదు. మనస్సు పాడౌతుంది. గాయపడ్డ హృదయంతో పిచ్చివాడులాగ ఊరంతా తిరిగి ఏ అర్ధరాత్రి సమయానికో కొంప జేరుతాడు. సగంరాసి వదిలేసిన ఆ కథవిషయం తిరిగి ఆలోచించేశక్తి

నాశనమౌతుంది. ఏదో సమయంలో కొడుకు శిథిలావస్థలోవున్న తన బట్టలమూటతో తయారై, వాటిని [illegible] చేస్తూ, ఫర్మానా చేస్తాడు. నిర్మల తటాకంలా [illegible] — [illegible] పదులపరుచుకొన్న [illegible] ఆశయాలన్నీ పటాపంచలౌతాయి. ఇంట్లో కూర్చొని [illegible] లోలేదు. [illegible] ఇల్లంతా [illegible] లాంతరు వెలిగి [illegible] అందులో నూనె వుండేదు; నిస్పృహతో [illegible] పోస్టేజీకి [illegible] —తన రచనలు [illegible] రోజులు [illegible] తిరిగి వచ్చేది. [illegible] కష్టాలు [illegible] రచనను సృష్టించాలి... [illegible] రచనల్ని చదివి ఆనందించేవాళ్లు దేశంలో చాలమంది ఉన్నా-వారెవరికీ తన కృషితో మాత్రం సంబంధంలేదు. తనను కథల్లో చూసిన పాఠకులకు—తన వాస్తవిక జీవితంలో ఏభాగమైనా తెలుసునా అనేది అనుమానించవలసిన విషయం. తన ఆశయాల్ని మెచ్చుకొనేవారికి, తన జీవితసమస్యలతో పనేమిటి ?

ఆ రాత్రి లాంతర్లో నూనె వుండటమే తనకు ప్రోత్సాహమై—ఏకాగ్ర దృష్టితో నిద్రాముద్రిత ప్రపంచంలోంచి, [illegible] కథ రాస్తున్నాడు. మధ్యలో గృహిణి "ఏమిటి [illegible] అది" అన్న [illegible] ఏదో [illegible] మాట రానేలేదు.

"క—ఫ"

"కథ!" అని వెటకారంగా నవ్వి ఆమె అంది: "కూ
గుడ్డకూ కొరగాని యీ కథ లెందుకు? గుడ్డికన్ను మూసినా
తెరిచినా వొకటే—మీ రచనలు కుటుంబానికి అ
ఉపయోగకరంగా వున్నా కడుపులో చల్ల కదలనివాళ్ళ
కాని—యీ సాహిత్యం మీ కెందుకూ?"

ఆమె కాపరానికి వచ్చింది మొదలూ, రోజుకొకసారైనా
ఈమాటల్ని అంటూనేవుంటుంది. మొదట్లో ఆమెకు త
ఆశయాన్ని విప్పి చెప్పేందుకు ప్రయత్నించేవాడు; కాని, త
మాటలు ఆమె చెవినికూడా సోకకుండానే గాలిలో కలి
పోతూండటంవల్ల—శ్రీపతి కిక్కురు మనకుండా విని ఊరుక
టాన్ని అలవాటు చేసుకొన్నాడు.

ఆమె విసుగుతో గొణుక్కుంటూ పడుకుంది.

రచనకు బ్రేకు పడ్డది. కలం మడిచి — ఆలోచించసా
గాడు. తనకు తగిన ప్రోత్సాహమూ, సానుభూతీ, ఆదరణ
వుంటే—తన రచనలు ఇంకెంత తీర్చి దిద్దబడేవి! ఈ ఒక్క
కుటుంబసమస్యా తీరిననాడు—తనవి సాటిలేని మేటిరచనల
అనగలవు. కాని తన జీవితంలో అది...తీరనికోరిక!

బీరువాలో పూర్తికాని తన రచనల దస్తరాన్ని చూసి
తన ఓపికకు తనే ఆశ్చర్యపడుతూ, "నాజీవిత సమస్య తీరిన
నాడు ఇవన్నీ పాఠక లోకానికి కానుకలుకాగలవు; అందాకా
వాటిముఖం నాకూ, నాముఖంవాటికీ మాత్రమే కన్పిస్తూ
వుంటుంది—" అనుకొని నిట్టూర్చాడు.

2

అదృష్ట జాతకుల మాటకొస్తే శ్రీపతికన్నా స్థానం ఇచ్చి
రాలి. ఇతర వారసులు లేని పాతిక వేలరూపాయల ఆస్తికి
తను యీనాడు అధికారవటం—సామాన్యమైన విషయం
మాత్రం కాదు.

ఆ ఐశ్వర్యకాంతిలో—పూర్వపు అతని బీదరికచ్ఛాయ
లోని ఏభాగమూ గోచరించదు. విధివశాన, తన తీరనికోరిక
తీరినకోరికగా పరిణమించి, తన పూర్వకష్టాల్ని సయితం
మరిచిపొయ్యేటట్టు చేసింది.

అతని జీవితలక్ష్యం మాత్రం మొదట్లో మారలేదు.
పూర్తికాని తన రచనల్ని అనేకులు చదివి ఆనందించే రోజొ
కటి ఇంకా ముందుందని అతను నమ్మాడు.

అనేకులు తనరచనలకోసం కాచుకు కూర్చున్నారు.
సంపాదకుల ఒత్తిడి జాస్తయింది. పాఠకులు తన రచనల్ని
పుస్తకరూపంలో చూడాలని కుతూహలపడుతూన్నట్టు ఉత్త
రాలు రాస్తున్నారు. తన పేరు అన్నివైపులనుంచీ ప్రతి
ధ్వనిస్తోంది.

అతను అనుకొన్న గొప్పసమస్య రూపుమాసినా, దాని
తానే మరికొన్ని సమస్యలు రాకపోలేదు. ఆ ఆస్తికి ఇప్పుడు
మరికొందరు దాయాదులు తయారై కోర్టు కెక్కారు. తన
ఐశ్వర్యం వాళ్ళచేత కబళింపబడకుండా భద్రపరుచుకోటం
మొదటిది—ముఖ్యమైనదీకూడా!

ఉన్న కాస్త తీరికలోనూ పాతరచనల్ని తీసి దుమ్ముదులిపి

[illegible] క్రమించేవాడు. [illegible] నడిచేది. హృదయంలో రేకెత్తే ఉన్నతభావాలు కాగితం మీదికి రాసటంలేదు. పదాలు తొట్రుపడతై. పూర్వపు రచనను చదువుతే- తెగినచోట [illegible] అతుకున్నట్టు స్పష్టం [illegible]. [illegible] క్రోధమూ, [illegible] [illegible] మూ, సౌఖ్యమూ [illegible] తన [illegible] [illegible] దిలిస్తుంది. [illegible] [illegible] [illegible]; తన [illegible] వచ్చిందేమో! రచన కుదరక, విసుగుతో విరమించేవాడు. 'కథకుడు'గా తనను తనే నమ్మలేనిస్థితిలో శ్రీపతి [illegible] తయారైంది.

3

ప్రభుత్వ చట్టాలకు శ్రీపతిలాంటి అనేకమంది జీవితాల్ని [illegible] చేసే [illegible]-తన [illegible] ద్వారా గల్పిక [illegible] అదేను [illegible]. శ్రీపతి [illegible] [illegible] 'శ్రీపతి' [illegible] [illegible] ఆపు [illegible] సదిలాక — ఆ [illegible] [illegible] ప్రవేశించాడు. చలనంలేని ఆ [illegible] [illegible] రాల [illegible] [illegible] — [illegible] [illegible] చిందీ— [illegible] !

[illegible] ఉన్నప్పుడు తనకున్న పలుకుబడి — [illegible] ఉద్యోగాన్ని ప్రసాదించటానికి ఉపయోగ

పడ్డది; ఆజీతం సరిగ్గా [illegible] పోతుంది. తాను [illegible] ఉన్నప్పుడు తనలో రేకె [illegible] [illegible].

[illegible] [illegible]యంలో దాగేందుకు తావులేక ఉరికిపడుతూన్న ఊహాల సమూహాన్ని [illegible] — శ్రీ[illegible] [illegible] ప్రక్రమించాడు. సరిగ్గా [illegible] [illegible] కాలలకు భయపడి మూల [illegible] 'కథ' — అది! [illegible] మార్పును తేలేకపోయింది!

ఇల్లంతా నిశ్శబ్దదేవత తాండవిస్తోంది. దీపపు వెలుగులో నిద్రాము [illegible] [illegible] — కలం నిరాటంకంగా సాగిపోతోంది. పూర్వపు రచనతో సరిగ్గా సరిపడే విధంగా రాయటాన్ని ఆకలం తిరిగి యీనాడు [illegible] [illegible] 'క[illegible]'కు [illegible] — ఏక [illegible] రాసిన [illegible] [illegible] కాదు; పడి [illegible] !

భార్య [illegible] ఉలిక్కి [illegible].

"[illegible] — [illegible]"

[illegible] లేదు. [illegible] [illegible] [illegible].

శ్రీపతికి పూర్వసంగతి జ్ఞాపకమొచ్చింది. తనమీద కారాలూ, మిరియాలూ నూరిన తన ధర్మపత్నికి యీనాడు తన కళారాధనతో పనిలేదు. తను భ్రమించే ఆటంకాలేమీ లేవు—ఉన్నా అవి తనమీద తగిన చర్య తీసుకునేటంత బలంగానూ లేవు.

జీవితాన్ని రెండు వసంతాలు వెనక్కు తిరిగి చూసుకొన్నాడు; అతని హృదయాంతరాళంలో యీ వాక్యాలు మారుమ్రోగాయ్: "జీవితంలో ఎప్పుడూ ఏదో వొకలోపమూ, సహస్యాకు డిక్రీయుతెయ్. ఉన్నా దాంతో కళారాధనను ముడిపెట్టుకోవటం తగనిపని. ఐశ్వర్యవంతుడినై నేను ఆరాధించలేని యీ సాహిత్య సేవను-బీదరికంలోనే సాధించగలను. ఈ వాతావరణంలోనే నా సాహిత్యసేవ మిన్నుముట్టగలదు."

మరి రెండు సంవత్సరాల్లో ఇది నిజమే అయింది!

—జనవరి, 1941

అకులజుడు

గదికిలో ప్రవేశిస్తూన్నప్పుడే వాతావరణంలో గొప్ప మార్పుందని నాగరాజుకు స్ఫురించింది. ప్రతిరోజూ తన రాకకు ఎదురుతెన్నులుచూస్తూ అనురాగపూరిత దృక్కులతో తనను ఆహ్వానించే చిత్ర — యీనాడు తనరాకకు తలెత్తయినా చూడకపోవటం నాగరాజు ఆశ్చర్యానికే కారణమైంది. తను గదిలో ప్రవేశించినట్టు నేలను తన్ని చేసిన శబ్దంకానీ, సన్నగాదగ్గిన దగ్గుకానీ ఆమెలో చలనాన్ని కలిగించనే లేదు. తన సమక్షంలో ఏకాగ్రదృష్టితో పుస్తకం చదువుతూండగా నాగరాజు ఆమెను ఇదివరకు ఎప్పుడూ చూడలేదు.

అతను ఖాళీగా ఉన్నకుర్చీలో కూలబడి, "చాల తీవ్రంగా చదువుతున్నావ్—" అన్నాడు.

ఆమె ముఖం ఎత్తింది. కాని, తనవైపు చూడలేదు. ముడిపడ్డ ఆమె కనుబొమలూ, తీక్ష్ణంగా చూసే ఆమె చూపూ, శబ్దమయ్యేటట్టు ఆమె పీల్చేగాలి—వీటి అంతరార్థాలలో ఏభాగమూ అతనికి తెలియలేదు.

"చి-త్రా!" అన్నాడు కొన్ని నిమిషాల నిశ్శబ్దాన్ని తోసిపుచ్చుతూ. ఆమెదృష్టి చలించనేలేదు.

"దీర్ఘాలోచనలో ఉన్నావా?" ఏదో చెప్పబోయి ఒణికిన ఆమె పెదవుల్ని అతను గమనించక పోలేదు.

"చిత్రా! ఒంట్లో కులాసాగా లేదా?" స్నేహాన్ని వ్యక్త

పరిచే క [illegible] సోమనాన్ని, [illegible] చెయ్యి చాపాడు.

ఆమె చేరా [illegible] అంది:
"ఆఁ... బాగా నేర్పావు [illegible] రాదగ్గ స్థలం కాదని చెప్పి మిమ్మల్ని విహారిస్తున్నాను—"

ఆమె [illegible] దీన్ని ఎవరికైనా [illegible] అవకాశం లేదు. [illegible] పోయ్యాడు. [illegible] శిలాప్రతిమలా నిలబడి పోయ్యాడు.

"నా [illegible]" అన్నాడు [illegible] చెవులు [illegible].

"అర్థమైంది!" [illegible] "[illegible] స్త్రీకి అన్యాయం చేయటానికి ప్రయత్నించటం ఎందుకు అర్థమౌతుంది...? అంది.

"అదే ఏమిటో [illegible]."

"నాదగ్గర [illegible] రాజూ! ఇన్నాళ్లూ నీ సంగతి గ్రహించకుండా ప్రేమించటం నాదే బుద్ధితక్కువ! స్నేహధర్మంలో నాగొంతు కొయ్యాలని చూశావ్ !—"

"చిత్రా! నీకు మతిపోతోందా?" అన్నాడు విసుగ్గా!

ఆమె కంఠధ్వని హెచ్చింది, ధ్వనిలో ఎంతెంత కఠిన పదాలు వర్షిస్తాయోననుకుంటే ఆమె ఉద్దేశానికి తెలియదు...

"[illegible] కుల [illegible] చించకుండా సంఘబహిష్కృతుణ్ణి, కులగోత్రాలు లేనివాణ్ణి

[illegible]మించటం సంభవించింది."

"అంటే?" అన్నాడు మాటకు అడ్డువచ్చి.

"అంటే?"... లేచివచ్చిన స్త్రీకుమారుణ్ణి ... కులహీనుణ్ణి... తెలిసిందా ..?" అతని తలమీద పిడుగు పడ్డట్టుంది. ఇంత నిందను భరించటంకన్న మృత్యువు నయం!

"చి—త్రా!" అన్నాడు గదంతా దద్దరిల్లేట్టు. పద్దెనా[illegible]యుగం ఉంటే తను ఆసమయంలో ఉపయోగించి తీరే[illegible]వాడు.

ఆమె చలించలేదు. ముసిపంటితో పెదవిని కొరికి ఇంకా కఠినస్వరంతో అంది: "నన్ను బెదిరించలేవ్ !... ఈనాటి నుంచీ, యీ క్షణంనుంచీ, నువ్వు నాకు అపరిచితుడివి ... మర్యాదగా వెళ్ళిపో-నీ పై పూతలతో లోకాన్ని మోసం చెయ్యలేవని తెలుసుకో... వెళ్లు-ఊఁ... వెళ్లు..."

ఎల్లా [illegible] పడ్డాడో తనకే తెలియదు. కఠినంగా చిత్ర అంటూన్న "వెళ్లు... వెళ్లు..." అన్నమాటలు ఇంకా అతని చెవుల్లో గింగురు మంటూనే ఉన్నై. వెనక్కు తిరిగిచూశాడు. దూరాన ఆ ఇంట్లోని లైటు మిణుకు మిణుకు మంటోంది... ఆ అగ్నిపర్వతంలోంచి బైటికి వచ్చాడు! రోడ్డుమీద నడుస్తూన్న జనమంతా తనను విమర్శనా పూర్వకంగా చూస్తున్నట్టుంది. తలవంచి నడుస్తూన్నా, బాధగా నేవుంది—!ఎల్లా [illegible]దిజేరాడో కూడా తెలియదు.

2

నిజమా? కలా? ఏమైందీ? తనతల్లి ... తనను కన్నతల్లి లేచివచ్చిన కులటా? తన బి. ఏ. విజ్ఞానమూ, వ్యక్తిత్వమూ,

ఏవీ కొరగానివి! చిత్ర! మధురతమ సంభాషణలో త...
ఉవ్విళ్ళూరించే వ్యక్తి! ఈనాడు ఇంత విచిత్రరూపు...
భయంకరమూర్తినీ ప్రదర్శించింది! ఆమెనోటి వెంటవ...
అంత కఠిన పదాలుకూడా భాషలో ఉన్నయా? ఎంత
ఎంతమార్పు! తన జీవితాన్ని నాశనంచేసేందుకే ఆ న...
ఛాయలోనీ భీకరత అంతా కరుడుకట్టి ప్రత్యక్షమైంది
ఆ దృశ్యాన్ని తను తలుచుకొని దుఃఖించనూ లేదు. ...
మరిచిపోనూ లేదు!

తల్లి! మహాపాపి! మాతృహత్య పాపంకాదని ...
ఏ శాస్త్రమైనా చెప్పినా, లేదు, తను నమ్మివుంటే ఇంతహ్య...
భారానికి గురయ్యేవాడు కాదేమో? తన జన్మరహస్యాన్ని...
కులగోత్రాల్ని ఇరవై రెండేళ్ళుగా తననుంచి దాచి...
యీనాడు అంత బాధనూ ఒక్కసారి అనుభవించమని ఆ...
పించిన రాక్షసి...తల్లిట! ఏ సుయోధనుడు, ఏ పాంచా...
ఇంత పరాభవాగ్నిలో ఉడికి పోయ్యారు? తలగడాతడిసి...
ఆ పరాభవాగ్ని ఆరదు!

ఇక ముందు తను ఏముఖం పెట్టుకొని కాలేజికి వెళ్తా...
ప్రేయురాలు పోయిందన్న విచారంకన్న...తను అపవిత్రు...
తెలిసిన బాధ ఎక్కువైంది. ఏ విజ్ఞానంతో తను లోకాన్ని...
కన్నెత్తి చూడగలడు?

గడియారం ఒంటిగంట కొట్టింది.

మరి గంటకు తనకొక రైలుంది...

తల్లి!...మాధుర్యంలేదా మాటలో!

"తల్లి...తల్లి!" బిగ్గరగా అని, పళ్ళుకొరికాడు.

ఆమెను అడిగి తెలుసుకుంటే? తెలుసుకోవటం కాదు;
...శించాలి! తనజీవితపు రాణింపో, క్షీణింపో తెలియాలి!
...ల్లిగా తలొంచుకొని స్టేషన్ వైపు నడవసాగాడు.

3

తలుపు తెరవగానే—వాడిన ముఖంతో, నిప్పుల్ని కక్కే...
...కళ్ళతో, చిందరవందరగా రేగిన తలవెంట్రుకలతో, ఒణుకు...
...తున్న పెదవుల్తో—కళ్ళెదుట ప్రత్యక్షమైన నాగరాజును
చూసి ఆమె ఆశ్చర్యపోయింది! నాగరాజేనా? నిద్రకళ్ళను
...నులుముకుంది...వాడే! ఎందుకొచ్చాడూ—ఇంత ఆత్రంగా,
అర్ధరాత్రి?

నాగరాజు మాట్లాడకుండా వెళ్ళి గదిలో 'పక్కమీద
కూలబడ్డాడు. ఆమె వెళ్ళి మధురంగా అంది: "శెలవలిచ్చారా
నాయనా?"

పళ్ళుకొరుకుతూ, "అవును—శెలవలు—ఇంక వెళ్ళక్క
...ర్లేదు—" అన్నాడు.

"నాగూ!"

"నీతో మాట్లాడాలిముందు—" మామూలు ధోరణిలో
తలవూపింది.

అపవిత్రురాల్ని, అపవిత్రుడు దోషిగానిలబెట్టి ప్రశ్నిం
చటం లోకానికిది మొదటి సారే కావచ్చు.

'అమ్మా!' అని గొంతుదాకా వచ్చింది. కాని యీదుష్టు
రాలికి ఆ పవిత్ర శబ్దాన్ని ఉపయోగించటం—తన నేరాల
సంఖ్యకు మరొకటి కలుపుతుందేమో?

"నీది ఏకులం—" అనగలిగాడా ఆ మాటల్ని? ఎంత

కఠినంగా అడిగాడు! ఏరాయి అసహాయురాల్నయినా ఇ ధైర్యంగా, కరుకుగా ప్రశ్నించగలడా తను ?

"నా—గూ!" కోపంలేదు ఆకంఠంలో !

"నేను అడిగిందానికి సమాధానంచెప్పు—"

ఆమె ఆశ్చర్యపోయింది; కాని వెంటనే తెప్పరిల్లి "నా కులంలేదు నాయనా !" అంది.

"నాతండ్రి ఎవరు ?" న్యాయాన్ని పరిశీలిస్తూన్నప్ప దయకు సందివ్వక పోవటం ముఖ్యంగా గమనింప, దగ్గ నాగరాజు నమ్మాడు...

ఆమె మాట్లాడలేదు. ఆమెకంటి వెంట నీరుకార నా భించింది. నాగరాజు చూడలేక పోయ్యాడు; కాని, దో తన నిర్దోషత్వాన్ని నిరూపించుకునే సాధనలో కన్నీ పెట్టుకోవటం తేలికైందని అతనికి తెలియక పోలేదు.

"ఔనమ్మా! యీ ప్రశ్న నిన్ను గాయపరచవచ్చు. గా యీప్రశ్నకే నేను ఇంతకుముందు యమబాధను అనుభ చాను. నా జీవితమంతా యీ ప్రశ్నమీదనే ఆధార వుంది..." ఎంత ప్రయత్నించినా ఆ రక్తస్పర్శ తన 'అమ్మా' అనిపించ గలిగింది !

కొన్ని నిమిషాలపాటు ఆమె మాట్లాడేందుకు వ్య ప్రయత్నంచేసి, చిన్న స్థాయిలో చెప్పనారంభించింది—

"నాకు కులంలేదు—గోత్రంలేదు—ఊరూ పేరూ లే దాన్ని—అపత్రురాల్ని—సంఘ బహిష్కృతను. లోక లోని పాపుల్లో ప్రథమస్థానం నాది. ఇది నిజమే కనుక దీ చెప్పుకునేందుకు నాకు భయంలేదు—కాని నా పాపాల్

కల్లా క్షమించరానిది—నిన్ను కనటమే నాయనా నా బాధలో కొంత భాగాన్ని నీకూ కూడా పంచి ఇచ్చాను. నా నేరానికి నీకుశిక్షపడ్డది...ఈతల్లికడుపున పుట్టటమే నీతప్పు-దీన్నే ఎవ్వరూ క్షమించరు—"

"అమ్మా ! నా తండ్రి ?" ఆజ్ఞను రూపించే కంఠధ్వని అది.'

ఆమె అర్ధోక్తిలోనే అందుకుంది: "నేను చెప్పలేను—ఆ గడిచిన జీవితంలోని ఏభాగాన్నీ నేను జ్ఞాపకం చేసుకొని బాధపడలేను— ఆ మోసగాణ్నిగూర్చి చెప్పి ఏం ప్రయోజనం ? నీ జన్మకు మాత్రమే కారకుడై—విశాల విశ్వంలో నిన్నూ, నన్నూ, విడిచి ఎక్కడికో వెళ్ళిపోయ్యాడు; సంఘం ఒప్పుకోని వివాహం మాత్రమే ఐంది—నువ్వు విజ్ఞానవంతుడివయ్యావ్; ఇన్నాళ్ళనుంచీ ఎన్నికష్టాలొచ్చినానిన్ను చూసి నాకు నేనే ఓదార్చుకొన్నాను. ఇంకెక్కడా చెప్పవోక— నేను నీ తల్లినని. నన్నొక దాసిగా, దాదిగావ్యవహరించు; అదే నాకు శిక్ష; నేను కూడా అల్లాగే చెప్పుకుంటాను. ఇది నీభావి జీవితాభివృద్ధికి తోడ్పడితే, అదే నాకు పదివేలు...నాతండ్రి! యీనాడు తెలుస్తోంది—నాచిట్టిబాబుకు నేనుచేసిన తీరని ద్రోహం! ఈ అపవిత్రురాలికి పుత్రుడివైనందుకేగా నీకీ బాధ ! • నన్ను చంపునాయనా! నీ అభివృద్ధినిచూసి నా ఆత్మ ఆనందిస్తుంది..."

నాగరాజుకుభూమ్యాకాశాలుఏకమౌతూన్నట్టనిపించింది. ఆమాటలు అతని హృదయ కుహరంలోని శక్తులన్నింటిని మేల్కొల్పినై. తన సౌఖ్యానికి బలిస్తంభాన్ని ఎక్కే తల్లి!

చాలదా తనకీ విశాల విశ్వంలో ఇంత సానుభూతి చూపే ఒక్క ప్రాణి ? తన కులీనత ఇంతకన్న ఎక్కువ సానుభూతిని ఎల్లా సంపాదించుకో గల్గుతుంది ?

కాలేజి జీతంకోసం ఆమె తన అభరణాల్ని అమ్మి డబ్బివ్వటం అతనికి గుర్తొచ్చింది. ఏ కనునీడ హస్తాలపైన తను పెరిగి పెద్దవాడయ్యాడో—వాటి నేనా తను తృణీకరించింది? మాతృశబ్దానికి లేని అపవిత్రతను తను కాదా ఇచ్చింది ? ప్రేమ ! ఆర్నెల్ల స్నేహంతో 'చిత్ర'పైన పాతుకుపోయిన ప్రేమ ! కులీనత పెనుగాలితో, కూకటి వేళ్ళతో పెల్లగిలిన ప్రేమ ! ఇన్నై రెండేళ్ళుగా కడుపులో పెట్టుకు కాపాడిన తల్లి మీద నేనా లేక పోయింది? అసలు ఆ 'ప్రేమ' తనలో వుందా?

"అ—మ్మా!" అన్నాడు గద్గదికతో.

"వద్దు నాయనా ! నన్ను 'అమ్మా' అనొద్దు. తుదిసారి నిన్ను దీవిస్తాను: నీ అభివృద్ధికి ఆదైవాన్ని తోడ్పడమని. నన్నొక నూతన వ్యక్తిగా మాత్రమే చూడు—బీదదానికీ, కులటకూ పుత్రులెందుకుంటారు ? — వెళ్లు బాబూ ! వెళ్లు—ప్రపంచం నన్ను నమ్మలేదు.—నా కుమారుడివై నంతకాలమూ నిన్నుకూడా నమ్మలేదు—నాకు విలువలేదు. అదే నీకూవర్తిస్తుంది...కాని, లోకాన్నే నిన్ను నమ్మేట్టుగా చేసుకొని మాసగించటం నేర్చుకో బాబూ—"

ఇది ఎంత సాధ్యమో తనకు తెలుసు. కోటిసంవత్సరాలు తలక్రిందులుగా తపస్సుచేసినా సంపాదించగలడా ఇలాంటి మధురమూర్తిని ? తను ఆజన్మాంతమూ దాసానుదాసు డైనా తీరుతుందా—ఆ మాటల ఋణం ? కులీనతకువ స్త్రీ—

యీ లోకంలో చాలామంది ఉన్నతస్థానాలకు ప్రచండ చలనం గలిగి తీరుతుందని తనకు తెలియకపోతేగా ?

"అమ్మా! ...నాకొద్దమ్మా—అల్లాంటి ప్రదర్శనా గౌరవం..." ఆమె పాదాల్ని తాకుతూ, "నువ్వు అపవిత్రురాలివా ? కాదమ్మా—! నీ యీ పాదరేణువుల్లో కూడా పవిత్రతవుంది ! అది ఎవ్వరికీ కన్పించదు; కన్పించినా ఒప్పుకోరు. నాకు కులీనత అక్కర్లేదు. ఒక్క జన్మవిధానంలోనే మనిషి విలువ వుంటే లోకంలో అనేకమందికన్న నేనేగొప్ప వాణ్ని..." అని పాదధూళిని కళ్ళకద్దుకొన్నాడు.

ఆమె ఆలోచించి అంది: "వెళ్ళి చదువుకో నాయనా !"

"నాకు చదువక్కర్లేదు అమ్మా! నేను గ్రహించలేని అనేక విషయాల్ని—ఏ చదువూ చదవని నువ్వు గ్రహించావు. నన్ను కాదనకమ్మా ! నీ పాదసేవలేని ప్రతిక్షణమూ నాజీవితంలో వ్యర్థమే!—ఇక్కడే వుంటాను—"

"పొరపడ్డావ్ ! నాగూ ! నీజీవితానందానికి నేను పెట్టని ఆనకట్టను—"

"కాదమ్మా కాదు; ఏకులీనతా, ఏ ఇక్కట్టూ, ఏబాధా ఏ విషాదమూ ఆటంకపరచలేని నీ కరుణార్ద్ర దృక్కులే నాకు కావాలమ్మా—!" అని ఏ లోకమూ, ఏ సంఘమూ, ఏఅపవిత్రతా అడ్డురాని మాతృమూర్తి కౌగిట్లోని సౌఖ్యాన్ని అనుభవించాడు—అకులజుడు !

— మే, 1941.

"కులట!"

కుటుంబ పరిస్థితులు అతి క్లిష్టంగా వున్నాయి. ఊరినిండా అప్పలూ—చేతులో దమ్మిడీ కూడా లేకపోవటమూ—ఆ రేళ్ళ తమ్ముడు మినహా గా 'నా' అనేవాళ్ళెవరు లేకపోవటమూ—పూటకూటికి మాడుతూ కూర్చోటమూ—పై పెచ్చు వారం రోజుల్నుంచి చిన్న తమ్ముడికి తీవ్రంగా జ్వరం తగులుతూ వుండటమూ—ఇవన్నీ ఒక్కసారిగా మిన్ను విరిగి మీద పడ్డట్టు—మాలతిని వేపుకుతింటూన్న తీరని సమస్యలు. ఇవన్నీ పరిష్కరించ బడేందుకు కావాల్సింది ఒక 'ధనమే'! ఆ ధన సంపాదనకేగా—యీ జనం తిరుగులాడటం!

డబ్బులేని తనకు ఏ డాక్టరు సహాయం చేస్తాడు? ఏవిధంగా తను తన తమ్ముణ్ని ఆదరించగలదు? ఒకప్పుడు తన జీవితం ఏ భర్త చేతుల్లో రాణిస్తుందని భ్రమపడ్డదో—ఆ ప్రబుద్ధుడు చల్లగా స్వర్గం చేరుకున్నాడు! తన జీవితమే తనకొక తీరని సమస్యగా వుండగా—ఆ తమ్ముడు—వాడుకూడా తనకొక గుదిబండ! సూర్యచంద్రులు నివసిస్తూన్న అపూరిపాక మినహా ఏ ఆస్తీ లేని తనకోసం ఎవరు నిట్టూర్పు విడుస్తారు?

కుటుంబ గౌరవంకూడా తన 'ధనం'తో పాటే హారతి కర్పూరంలాగు హరించుకు పోయింది! ఇంతమందికీ కూడు పెడుతూన్న అదే ఆ సృష్టికి—తమ్ముడూ తనూ దూరమై పోయినట్టుగా వుంది! తనలాంటి వాళ్ళను యీ భూమాత ఇంకెన్నాళ్ళు మొయ్యాలో?

కుర్రవాడు మూలుగుతూ, "జా—వ! అన్నాడు. ఎక్క-

నుంచి వెతుక్కు వస్తుంది—జావ? తమ్ముడు నిరుత్సాహ పడకుండా, "తెస్తాను నాయనా!" అంది.

"ఇప్పుడే!" అన్నాడు కుర్రవాడు.

తమ్ముడి తలను తాకుతూ, "ఇప్పుడే తెస్తాను" అంది. వాడు సమాధానపడ్డట్టు తలవూపి, ఏదో బాధతో కళ్ళు మూశాడు. వాడికోసమే తను బతికివుంది! వాడికోసమే—బరువైన కాళ్ళను యీడ్చుకుంటూ మెల్లిగా బజారులో పడ్డది.

పట్టణంలోని ఎలక్ట్రిక్ లైట్లు అవిచ్ఛిన్నంగా కాంతిని ప్రసరింపజేస్తున్నాయి. షికారువెళ్ళి చల్లగాల్ని మేసి వస్తూన్న పెద్దమనుషు లందరూ, తనను చూడకుండానే సాగిపోతున్నారు. చూచిన ఒకరిద్దరూ 'నీఖర్మం అంతే!' అన్నట్టు నవ్వి ముసి ముసిరా నవ్వుతూ చక చకా సాగిపోతున్నారు. తన నీడను మాత్రం తోడుగా తీసుకొని మెల్లిగా అలసి, సొలసి వీధి చివర కోమట్టుదగ్గరకు చేరింది.

షావుకారు ఆమెను తేరిపార జూచి, "ఏమమ్మా! పాత బాకీ యింకా జమకట్టనే లేదుగదా!" అన్నాడు.

"ఇస్తాను బాబూ! ఒక్కణా గోధుమ నూకను ఇద్దూ?"

"చాల్చాల్లే—ఇదేమన్నా వ్యాపారమా? గోంగోర పచ్చడా? వెళ్ళవమ్మా—వెళ్ళు; ఎవరన్నా వింటే నవ్వుతారు—"

ఒకప్పుడు సకల సౌఖ్యాల్ని అనుభవించిన తనకు ఎంత పరాభవం! వంచిన తలను ఎత్తకుండా, నిరుత్సాహంగా—గమ్యస్థాన నిర్ణయం లేకుండానే బయలుదేరింది! ఆమె సౌఖ్య దినాలన్నీ కళ్ళకు కట్టినట్టుగా ఉన్నాయి. అధమం నాటిని

మరచిపోగలుగుతే ఆమెకు కొంత మనశ్శాంతి ఏర్పడివుం
కాని, ఇది మానవాతీతమైన విషయం! చీకట్లో ఎవరు
చూడకుండా కన్నీళ్లను ఒత్తుతూన్న చీరకొంగు అప్పటికప్పు
బాగా తడిసిపోయింది!

తను మాడినా—చచ్చినా—తమ్ముడికి గతేమిటి? మందుల్నీ
మాత్రల్నీ పోషణ లేకపోయినా తను వాడికి జానెడు కూ
కాచి ఇవ్వలేని స్థితికి వచ్చింది! మానవజన్మ ఎత్తికూడా
కోరగాని తృణాల్లో తనే ప్రథమురాలై వుంటుందని ఆమె
నమ్మింది! ఇంత విశాల విశ్వంలో 'దయ' అనే పదార్థ
మీనాడు తనకు—కంచు కాగడాలు వేసి వెతికినా—
ఎక్కడా కన్పించేట్టు లేదు! సముద్రుడు మాత్రం—చంద
మామను చూచి—తనలాగే ఘోషిస్తున్నాడు! కాని అతను
కనడు; వినడు!

2

చేతులో వున్న స్టెత స్కోపును చూచి డాక్టరని భ్రమపడి
వుంటుంది.

"డాక్టరుగారూ!"

"ఏం కావాలి?"—తీక్షణంగా చూశాడా యువకుడు.

"మా తమ్ముడికి నాలుగురోజుల్నుంచీ జ్వరం—" పాడి
గొంతుకతో చెప్తోంది.

పరీక్షగా ఆమెను చూస్తూన్న అతనికి, ఆమెలో ఏమాధు
ర్యం కన్పించిందో కాని, "నన్ను వచ్చి చూడమంటావా?"
అన్నాడు.

ఎంత మధురంగా అడిగాడు! ఆమె తల వూపింది—ఒక విధమైన ఉత్సాహాన్ని కనబరుస్తూ.

"ఏమిస్తావు?" ఈ ప్రశ్న ఏ డాక్టరు దగ్గరా తప్పేట్టుగా లేదు! తను ఎవరికేం ఇవ్వగలదు? ఎవరైనా తనకు ప్రాణదానం చేసినా—వారికి ఈ జన్మలో మాత్రం తను కృతజ్ఞురాలను లేనని ఆమెకు తెలుసు! మానవుల్లో వున్న ధనతృష్ణ సంగతి ఆమెకు తెలియకపోతేగా!

"నాదగ్గరేముంది ఇచ్చేందుకు?"

"నాకు కావాల్సిందే—ఇస్తే—?"

"నాదగ్గరా? ఏం కావాలి?" అమాయకంగా ఆమె అడిగింది.

"నువ్వు కావాలి—"

తనేం తప్పు చేసిందని—తనను అందరూ ఇంత తేలిగ్గా చూస్తున్నారు? తన వెనుక ఎవ్వరూ లేరనేగా ఈ యువకుడు తనను కోరగలిగాడు! స్వార్థమనేది ప్రతి చిన్న సహాయానికీ—నీడలాగు అంటిపెట్టుకు వుండాల్సిందేనా? ఇన్నాళ్లూ మానవులు ఒక్క డబ్బుకే ఆశిస్తున్నారని తను తలిచింది—పొరపాటై వుండాలి. తన శరీరాన్ని చూచుకుంది; ఎంత [illegible]గా వుంది! [illegible] అద్దంలో చూచుకున్న తన ప్రతిబింబం తననే వెక్కిరించింది; 'ఇంత వికృతంగా తయారయ్యావేం?' అన్నట్టు కృశించి, వాడిన తన ముఖం తననుచూసి నవ్వింది! ఈలోకానికి తను నచ్చిన విధానం ఇది ఒక్కటేనేమో? ఈ డాక్టరుగారికి తను మానాన్ని బలి ఇవ్వటమే ఫీజు! ఆమె అరచేతులలో ముఖాన్ని దాచుకొని

వల వలా ఏడ్చింది.

"ఏదో ఒకటి తేల్చుకో త్వరగా—"

"నన్నెందుకు అపవిత్రం చేస్తారు? నన్నెందుకు బా[ధపెడ]తారు? నన్ను క్షమించండి—మీ కాళ్ళు పట్టుకుంటా." ఆత్మాభిమానాన్ని పూర్తిగా చంపుకొని మాట్లాడిన ఆమె మాటలకు ఆ రాళ్ళు కరిగివుండేవేమో కాని, ఆపరేషన్ లక్ష[ల] అలవాటుపడ్డ డాక్టరుగారి మొండిగుండెకు ఏ చలనమూ కలుగలేదు!

"ఈ నల్లి బొల్లి ఏడ్పులకేం—నువ్వు మహా పతివ్రతవైనట్టుగా మాట్లాడుతావేం? అయినా నాకెందుకు ఈ అనవసరపు తగలాటకం?"—డాక్టరు దబాయించి రెండు అడుగులు ముందుకు వేశాడు.

తన తమ్ముడూ, వాడు తనవైపు దీనంగా, జాలిగా, బాధగా చూసి, 'అక్కా!' అని కష్టంగా పిలవటమూ—అన్నీ ఆమెకు ఒక్కసారిగా కళ్ళముందు జరుగుతూన్నట్లనిపించింది. తను తప్ప తన తమ్ముడికి ఇంకెవరున్నారు? లోకం దృష్టిలో తన ధనంతోపాటు తన పాతివ్రత్యంకూడా జారుకోబట్టేగా—తనముఖ కళనూ, దుస్తుల తీరునూ పట్టి యీ 'సైకాలజిస్టు' తన నొక 'కులట'గా జమకట్టగలిగింది! తను పాతివ్రత్య ధర్మాల్ని త్రికరణశుద్ధిగా నిలబెట్టుకోగలిగితే మాత్రం తనకు జరిగేదేమిటి? లోకం తన నేమన్నా పోషిస్తుందా? లోకానికి తనతో పని లేనప్పుడు, తనకులోకంతో మాత్రం ఏంపని? వేరే గత్యంతరం లేనప్పుడు తనలాంటి నిస్సహాయకు 'మరో మార్గాన్ని' చూపగలవారెవరీ? గొప్ప

ఇళ్ళల్లో చాటుగా, మాటుగా జరిగేవి—పవిత్ర వ్యభిచారాలయితే—ఇవ్వి అపవిత్రాలు—ఇంతేగా తేడా! ఇది త్యాగమే అయినా—లోకం హర్షించదు! తనలాంటి వాడిన పుష్పాలకూ, ఆ చెయ్యిజాపే—పెద్దలు ఇంకా నిల్చివున్నారనే విషయాన్ని ఆమె ఆక్షణంలో తన జీవితంలో మొట్టమొదటిసారి గ్రహించగలిగింది! అమృతానికి ఆశపడితే—విషం ఎదురైంది!

"డాక్టరుగారూ!" ఆగాడు—అతను.

"వెళ్దాం రాండి"

"ఇష్టమేనా?"

చచ్చిన తనను ఇంకా చావ బాదటం దేనికి? విధిలేక తలవూపింది. డాక్టర్ విజయసూచకంగా చిరునవ్వునవ్వాడు. ఆకాశంలో చంద్రుడు 'ఇంతకన్న మూలనున్న ముసలమ్మల మీదికి దండయాత్రచేసి కీర్తి సంపాదించొచ్చు' అన్నట్లు వెలవెల బోతున్నాడు!

3

కుర్రవాణ్ణి పరీక్షించి—డాక్టర్ ఒక మాత్ర ఇచ్చాడు; కుర్రవాడు దానిని మింగి, బాధగా కళ్ళు మూశాడు.

ఆతురతతో డాక్టర్ ముఖాన్ని చూస్తూన్న ఆమె, "ఏమండీ?" అంది.

"మరేం ప్రమాదంలేదు"—పెదవి విరిచాడు.

కుర్రవాడు బాధగా, "అక్కా!" అన్నాడు. ఆమె కుర్రవాడి వెచ్చని శరీరాన్ని తాకింది; వాడు ఆమె చేతిని గట్టిగా పట్టుకున్నాడు.

"ఏం కావాలి నాయనా?"

"జా—వ!"

"ఇవ్వాచ్చు"—[illegible]. ఆమె [illegible] దృక్కుల్తో ఇంటివాసాల్ని లెక్కిస్తోంది.

"కాచి ఇవ్వు—" ఏం సమాధానం చెప్తుంది?

"మాట్లాడవేం?

"డబ్బులేవ్వు—"

'అందుకే ఇంత సులభంగా నాకు లొంగావు' అన్నట్టు చూస్తూ, డాక్టరు జేబులోంచి ఒక రూపాయి తీసి ఇస్తూ "తీసుకు [illegible]—నేను ఇక్కడే వుంటాను" అన్నాడు.

ఒక్కసారిగా ఆమెలో లేనిశక్తి ఏదో ప్రవేశించింది. ఆమె ఉత్సాహపూరిత [illegible] డాక్టరుకు కృతజ్ఞతను చూపాయి. [illegible] చెప్పగలదు?... ఆమె కాచి ఇచ్చిన జావ తాగి [illegible] చూస్తూ—కుర్రవాడు నిద్రపోయ్యాడు.

[illegible], దుంగాన [illegible] విన్పిస్తున్నాయి; ఇంటిచుట్టూ [illegible] చెవికోసిన కుక్కలాగు, [illegible] కంఠశోష చేస్తున్నాడు.

డాక్టరు మెల్లిగా లేచి, [illegible] చూస్తూన్న ఆమె చేతిని [illegible]న్నాడు. ఆమె చేతి స్పర్శకు ఎక్కడెక్కడో దాగివున్న కామభూతాలు, డాక్టర్ శరీరాన గంతేస్తూ

[illegible]మించుకున్నాయి. [illegible] గొంగళి పురుగులు పాకినట్టనిపించింది; ఏమైతే నేం? తను [illegible] చేసింది! తను [illegible] గాలిలో కలిసి, కరిగి పోయ్యేశక్తి లేకపోయింది. ఆమె మేలు [illegible] కృతజ్ఞురాలవ్వాలి. ప్రాణంతో [illegible] చూసుకుంటున్న తమ్ముడికి ప్రాణదానం చేసిన అతన్ని తృప్తిపరచడం తనవిధి!...

[illegible] ఆ భర్తతో పాటే సెలవు పుచ్చుకున్న తన యవ్వన [illegible] —చలనం కలగటంలేదు; అందుకు ఆమె శరీరంలోని [illegible] సహాయపడే [illegible]; [illegible] నారీత్వాన్నే భగ్నం [illegible] ఉండాలి.

[illegible] సూనానికి డాక్టరు. "ఏం?" అన్నాడు.

"నను స్థిరంగానే వున్నాను"—అని గుండెను రాయి చేసుకొని పలికింది. డాక్టరు ఆమెలోకి—నారీత్వాన్ని [illegible] మోహతాపములో [illegible] చెయ్యగలననే ధీమాతో వున్నాడు.

ఆ [illegible] లాంతరు వెలుగులో, వదిన వేసారి, ఆమెలో మిగిలివున్న ఆ కాస్త [illegible]—యీ డాక్టర్ 'భ్రమ' నాల్గో జాములో బుడబుక్కల పాట వినపడేటంత వరకూ, సాగింది. ఆమెను [illegible] సపత్నివ్రతల కథల పేజీలు [illegible]న్నాయో కాని డాక్టరు చీకటి పారేసే మామిడి టెంక లాగు—ఆమెను [illegible] పాటు [illegible] తోసేదాకా ఆమెకు తెలివిరాలేదు. [illegible], తేలిపోతూన్న [illegible].

కుర్రవాడు "అమ్మా!" అని వికారంగా [illegible]...

ఏ అమ్మాన్మ పలకక్కపోయినా, అక్క కుర్రవాడి పక్కలో జేరి, ''ఏం నాయనా?'' అంది. కుర్రవాడు కక్కిన రక్తాన్ని చూసేప్పటికే ఆమె నిశ్చేష్ట అయి వుంటుంది. ఆమెమాటకు సమాధానం లేదు. కుర్రవాడి శీతల శరీరాన్ని ఆమె స్పృశించ లేకపోయింది!

ఎవరికోసం తను త్యాగంచేసిందో, ఏ ప్రాణికోసం తన నారీత్వాన్ని వినియోగించి, ఒక నూతన వ్యక్తికి భార్యాత్వాన్ని వహించి, అపవిత్రురాలై సహించి వూరుకుందో— ఆ తమ్ముడే తనకు దక్కలేదు!

''డాక్టరుగారూ!'' అంది భగ్నస్వరంతో.

ఇంకెక్కడి డాక్టరు? అవసరం తీరగానే ఆయనగారు వుడాయించిన ద్వారంలోంచి 'బొంయ్'మని వచ్చిన పెనుగాలికి ఆ గుడ్డిలాంతరు రెపరెపలాడి ఆరిపోయింది. దాంతోపాటు ఆమెలోవున్న ఆశాజ్యోతికూడా ఆరిపోయింది. ఆ చీకటి సముద్రంలో ఆమెకు ఇంకేమీ కన్పించటంలేదు. తను చచ్చినా—తన అపవిత్ర దేహాన్ని యీసంఘంలో ఎవ్వరూ తాకరనే ధృఢనమ్మకంతో, చెట్టుమీది గుడ్లగూబ స్వరాన్ని కూడా వినకుండా ఆమె శాశ్వత నిద్రను వరించింది.

ఏమైనా ఆమె మాత్రం ఒక 'కులట' కింది మారినసంగతీ అల్లా వ్యవహరింపబడుతూన్న సంగతీ, నాకూ తెలుసు!

—జూన్, 1940.

అంతరాత్మ

“ఇందులో నీ సహాయంకూడా చాలా అవసరం” అన్నాడు, తమ్ముడివైపు ఆశగా చూస్తూ, రాఘవయ్య.

“అంటే?” అన్నాడు వెంకటరత్నం, అర్థంకాక.

“ఈ పదిహేనువేల రొఖ్ఖమూ, యీ బంగారు వెండి సామాన్లూ, పత్రాలూ—అన్న పొయ్యేదాకా మనకు తెలియవు. ఇందులో మనం కాస్త తీసుకుంటే—?”

“ఆమాట అన్న అనలేదే?”

తమ్ముడి అమాయకత్వానికి నవ్వి, “అంటే ఇంత గోలెందుకూ? అనలేదు కనుకనే రెండోకంటికి కన్పించకుండా మనం పూర్తిచేద్దాం!” అన్నాడు.

వెంకటరత్నం చిన్నన్న మాటలకు ఆశ్చర్యపోయ్యాడు. అన్న చనిపోయిన కొన్ని గంటలకే అతని ఆస్తి వివరాలు తనకు తెలిసినై. అప్పుడే దానిలో కొంత భాగాన్ని భుక్తం చేసే దురభిప్రాయాలా?

“ఇది అన్యాయం—”

“న్యాయమైన, కష్టార్జితమైన సంపాదన ఏడుస్తే—ఒక మానవ జీవితంలో ఎవరైనా పదివేల రూపాయలు కూడబెట్టగలరూ? మనతో భాగాలుపడ్డ అన్నయ్య—ఇంత సంపాదన ఎల్లా చెయ్యగలిగాడో ఆలోచించు—”

ఒక్క కష్టార్జితాన్నే గురిగా పెట్టుకుంటే మానవుల్లో ఇంతమంది భాగ్యవంతులు ఎలా తయారయ్యారో వెంకటరత్నానికి అర్థమవలేదు. ఐనా ఇది చాలా దుర్మార్గమైనపని

అని అతని అంతరాత్మ ఘోషిస్తూనే వుంది.

"ఏమంటావు?" అన్నాడు తమ్ముడివైపు చూస్తూ.

"ఒద్దు—"

"ఇంత అమాయకుడివనుకోలా" అని స్వరం ఎక్కించి గంభీరంగా, "పరిశీలనంలో ఇప్పుడేమీ చెయ్యలేకపోతే చేతులు కాలాక ఆకులు పట్టుకోవటమే అవుతుంది. పరువు మర్యాదలుగల మనను చాటుగానైనా ప్రశ్నించేవాళ్ళుండరు...పోనీ వెండీ, బంగారమూ, పత్రాలూ. అయితే ఎవరైనా అనుమానపడతారు. అందరి చేతుల్లోనూ నలిగేందుకు హక్కున్న కరెన్సీ నోట్లయితే ఏ ఇబ్బందీ ఉండదు. బాగా ఆలోచించుకో" అన్నాడు తెరిచివున్న ఇనప్పెట్టెలోకి వేలుపెట్టి చూపుతూ.

ఆ కరెన్సీనోట్ల కట్టల్ని చూసేటప్పటికి పాపభీతిగల వెంకటరత్నం మనస్సుకూడా చలించింది. చిన్నన్న చెప్పిందాంట్లో నిజం లేకపోలేదు. భాగాలుపడ్డాక తన ఆస్తిలో చాలా భాగాన్ని కోర్టులపాలూ, దురభ్యాసాలపాలూ చేశాడు. రేపు పిల్లలు పెద్దవాళ్ళయ్యాక, వాళ్ళకు ఏ రూపంలో తానేం ముట్టచెప్పగలడు? ఇదంతా ప్రమాదమని తను భయపడాలి? దొంగతనాన్ని పట్టుకోవటమంటూ లేకపోతే—ఎంతమంది దొంగలయ్యేందుకు ఉవ్విళ్ళూరుతారో?

చిన్నన్న చెప్పినమాటలు ఎల్లా చెవికెక్కి ఇంజక్షనులాగ పనిచేసెయ్యా కాని, వెంకటరత్నం అర్ధాంగీకారంగా తల ఊపాడు. రాఘవయ్య అమితోత్సాహంతో నవ్వి, "ఐతే ఎంత తీద్దామంటావు?" అన్నాడు.

"నీ ఇష్టం"

"ఆరువేలు—ఏం?"

"కనుక్కుంటారేమో?"

"ఇంకా ఆ భ్రమ నీకు దేనికి? నీ నోటివెంటా, నానోటివెంటా బైటికిరావాల్సిందే కాని—ఇంకోవిధంగా యీసంగతి పరాయివాడికి తెలియటం కలలోనివార్త."

రాఘవయ్య మూడువేల రూపాయిల నోట్లను తన చేతికి అందించాడు; వాటిని ఎట్లా తీసుకొని జేబులో పెట్టుకున్నాడో అతనికి తెలియదు. డబ్బు అందరికీ గొప్ప సమస్యగా ఉన్నప్పుడు దాన్ని హృదయపూర్వకంగా నిరాకరించగలవాడెవడు?

2

చిన్నన్న కొడుకు పోయిన సంగతి విన్న క్షణానే వెంకటరత్నం మంచానపడ్డాడు. డాక్టర్లు ఒకళ్ళకు ఇద్దరు మారారు. కాని వ్యాధి ఫలానా అనికూడా గుర్తించలేకపోయారు.

ఆ పాపిష్టి డబ్బును తెచ్చుకున్నప్పటినుంచీ అసలు తనకు అరిష్టం సంభవించింది. పూటకు రెండుశేర్ల పాలు ఇచ్చే ఆవు కాస్తా చావటమేమిటి? తనాబీలాగు తిరిగే తను ఏరోగమూ లేకుండానే మంచమెక్కటమేమిటి? ఆ పాపిష్టి సొమ్ముతో చిన్నన్న కుర్రాడికి గొలుసు చేయిస్తూండగానే — దాన్ని మెడలో వేసుకు తిరిగే ప్రాప్తి లేకుండానే వాడు టపాకాయలాగు చిన్నబిడ్డనొప్పితో ఎగిరిపోవటమేమిటి? ఆదొంగ సొమ్ము పాపఫలితం కాకపోతే దీన్ని ఇంకోవిధంగా తనెల్లా

సమర్థించుకోగలుగుతాడు ?

లంకణాలు ఒకటికి పది అయినై. ఆ అర్ధరాత్రి ఇనపపెట్టె ముందు తనూ చిన్నన్నా కూర్చొని చేసిన వెధవపని తలుచుకున్నప్పుడల్లా వెంకటరత్నం భయంతో ఒణికేవాడు. ఆ బలహీనతలో యీ బాధ మరీ దుర్భరమయింది. వాళ్ళుపోస్తే గంగనీళ్ళను తాగుతూ ఎలాగో బతికి వున్నాడు కాని — లేకుంటే యీపాటికి తను పెద్దన్నను కలుసుకునేవాడే!

మరి రెండు సూర్యోదయాల తరువాత తన మంచం చుట్టూ జేరిన జనం తను పిచ్చిమాటలు మాట్లాడుతూన్నట్టుగా సంభాషించటం తనకు తెలుసు. కాని అదంతా స్వప్నంలో జరిగే ఘట్టంలాగు స్ఫురించింది.

ఆ రాత్రి పీడ కలలతో అతని మనశ్శాంతి మరీ చెడిపోయింది. కలలో వదినగారు దీనంగా ఏడుస్తూ ఆరుగురు పిల్లలతో సహా ప్రత్యక్షమైంది. ఆ పిల్లలు — తన పిల్లలలాటివాళ్ళే! వాళ్ళకు తండ్రిలేని లోటులోకూడా రెక్కలు వచ్చేదాకా జీవనం గడవాలి; మొగపిల్లలకు చదువులు కావాలి. ఆ ముగ్గురు ఆడపిల్లలకూ పెళ్ళిళ్లు కావాలి. ఆ సంసారాన్ని అపది, నిస్సహాయ, ఆ వదినగారు శక్తివున్నా లేకున్నా యీదుకు రావాలి! కాని ఆమెను ఆ సముద్రంలో ముంచేందుకు తను ప్రయత్నించాడేమో?

అన్నగారుకూడా కలలో కన్పించాడు. కలలకు చచ్చినవాళ్ళకూ, బతికినవాళ్ళకూ భేదం ఉండదు కాబోలు! అన్న అన్నాడు: "నా మరణశయ్యమీద నా సంసారాన్ని మీ ఇద్దరినీ నమ్మి మీమీద వదిలినందుకు ఇంత ద్రోహమా ? రక్తస్పర్శనైనా తలచకుండా ఇదేనా మీరు నాకు చూపే కృతజ్ఞత...?"

పెద్ద కేకతో వెంకటరత్నం లేచి కూర్చున్నాడు. అతని భార్యవచ్చి, "ఏమిటి?" అని అడిగింది. అతను భయంతో ఏమీ చెప్పలేక పొయ్యాడు; చెప్పదల్చుకోలేదుకూడా.

ఆ మిగతా రాత్రి నిద్రాదేవి అతనితో విరోధం పూనింది. అన్న బిడ్డల గొంతులు కోసి ఆరక్తంతో తను ఆనందిస్తూన్నట్టు స్ఫురించి అతని ఆత్మ ఘోషించసాగింది. తన సంసార పోషణకు సరిపొయ్యే ఆదాయం తనకు ఉండగా తనకెందుకు ఆ అనాధల ఉసురు ? అసలు ఆపాడుపనికే యీ శిక్షేమో?

ఎల్లాగైనా యీరకం ఆలోచనల్ని తప్పిద్దామని గట్టిగా కళ్ళుమూసుకున్నాడు. కన్ను మూశాడో లేదో చచ్చినఅన్న రూపం ప్రత్యక్షమైంది. మేలుకుంటే పశ్చాత్తాపంతో కుమలాల్సిన బాధ! కన్ను ముయ్యటానికి కూడా భయమే! తెల్లారిందో లేదో తెలియదు; అవతెలిగదిలో వదినగారి కంఠం వినవస్తోంది.

"ఆయన పోయిన పదిహేను రోజులకే ఆబిడ్డ చనిపోవటం, మరిదికి వెంటనే జ్వరం రావటం...మన ఖర్మం కాకపోతే మరేమిటి? మన వంశానికి ఎంత దుర్దశపట్టింది?" ఆ తరువాత మాటలు లేవు; వదినగారు సన్నని గొంతుతో కుమిలిసట్టు ఏడ్వటాన్ని తన చెవులు గుర్తించినై.

ఇంత దయతో మాట్లాడటాన్ని అతను భరించలేక పొయ్యాడు. తనలాటి పాపికి ఎంత ఆదరణ ! ఎన్ని లక్షల రూపాయలిచ్చి తనుఆలాటి మాటల్ని వినగలడు?వదినె-చిన్న

తనంలో తను రాత్రి ఇంటికి ఆలస్యంగా వచ్చినందుకు తండ్రి చేత చివాట్లుతిని, ఆకోపంతో అన్నం తినకుండా బిగతీసుకు పడుకుంటే—ఆ అర్ధరాత్రివేళ యీ వదినే తనకోసం లేచి వచ్చి బతిమాలి, అనేక విధాల నచ్చచెప్పి, స్వయంగా తన చేత అన్నం తినిపించటాన్ని తనెట్లా మరిచిపోగలడు? ఆ దేవత మీదనేనా తను కత్తికట్టింది? ఆత్మా, హృదయమూ, ఉన్న తను యీ క్రౌర్యాన్ని పూనబట్టే... చిన్నన్నబిడ్డ శరీరంపై పడ్డ మృత్యుదేవత శీతలహస్తం తనకుకూడా సమీపంలో ఉందేమో? పశ్చాత్తాపపడి, ఆడబ్బును ఇచ్చేస్తే తనకేమైనా ముక్తి వుంటుందేమో?

కళ్లు మూశాడు—ఆ అన్న!

భార్యను పేరుపెట్టి పిలిచాడు. వదినా, భార్యా పరుగెత్తుకుంటూ వచ్చారు; వదినగారి కళ్లు చెమ్మగిలి ఉన్నయ్. భార్యముఖం వాడి వుంది. ఎందుకు తనింత బాధపడుతున్నాడు?

తనకు తెలియకుండానే ఆ మంచంలోంచి వదినగారికి నమస్కరించాడు. ఆమె స్తబ్ధయై చూస్తోంది.

భార్యతో "ఆపెట్టెలోవి మూడువేల రూపాయిలు వదినకివ్వు" అన్నాడు ఒణుకుతూన్న కంఠంతో.

"ఏమిటి —కలవరిస్తున్నారా?" అంటోంది వదిన.

"లేదు—ఏమిటో నేను చెప్పలేను; తీసుకోండి—"

"నాకు అర్థమవటం లేదు—"

"అర్థమైతే యీ దీనుడిమీద దయావాహిని ప్రవహించదు వదినా!" అని తలగడాలో తలదాచుకొని వెక్కి

వెక్కి ఏడ్వ నారంభించాడు—చిన్న పిల్లవాడిలాగు! తోడికోడళ్ళిద్దరూ ఒకరిముఖాలొకరు చూసుకుంటూ నిలబడ్డారు.

కొంతసేపటికి తన స్థితిని గ్రహించుకొన్నాడు. గొంతుక తడి ఆరిపోయింది. మాట్లాడటమే కష్టమనిపించింది.

"ఇమ్మని చెప్పింది నీకే!" అన్నాడు ఎట్లాగో.

భార్య ఇంకా కదలకపోవటంచూసి, తూలుతూన్న శరీరంతో లేచివెళ్ళి, పెట్టెలోని కరెన్సీనోట్లకట్టల్ని తెచ్చి వదినగారి ఎదుట నిలబడి ఆమెకు అందిచ్చాడు. ఆమె అగమ్యగోచరంగా అతని ముఖంలోకి చూసింది. ఆమె ముఖంలోకి చూసే ధైర్యం అతనికి కలగలేదు. ముఖం వంచే మాట్లాడుదామని గట్టి ప్రయత్నంమీద నోరు తెరిచాడు. కాని ఆనోటి వెంట మాటలు రాలేదు; నెత్తురు వచ్చింది; దాంతో అతని శ్వాసలన్నీ యీలోకంలోని పనుల్ని మానుకున్నయ్. అతని శిథిల శరీరం నేల వ్రాలింది.

వదినగారికి మాత్రం—మరిది, సంధివల్ల మరణించాడనే ఇప్పటికీ నమ్మకం!

నవంబరు, 1941

విషమ పరీక్ష

"నిండు ముఖంతో ఉల్లాసంగా లోకాన్ని చూసి నవ్వుతూ, మేఘాల్తో ఆటలాడుకుంటూ—పరుగెత్తుకు పోతూన్న ఆ చందమామ మన కోసమే—కదూ?" సుభద్ర మాట్లాడకుండా గంభీరంగా అనంతాకాశంలోని శశి సౌందర్యాన్ని చూస్తోంది.

"జీవితమంతా నువ్వూ, చంద్రుడూ, ఐతే—?" అర్థోక్తిలోనే ఆగి, వేణు ప్రశ్నార్థకంగా ఆమె ముఖంలోకిచూశాడు.

అమాయకంగా లోలోన నవ్వుకొని ఆమె అంది: "ఇప్పుడల్లాగే అనిపిస్తుంది—"

"ఎప్పుడూ ఇల్లాగే అనిపిస్తుంది; నిద్రావస్థలో, జాగ్రదావస్థలో—ఊహల్లో, పోహల్లో, అన్నింటా నువ్వే ఆక్రమించావ్...ఇతర్లకు ఇందులో తావులేదు. ఎప్పుడూ నువ్విలా నాపక్కనే ఉంటే...?

"ఏంచేస్తారు?"

కొంటెగా నవ్వి అన్నాడు: "ఏంచేస్తానో? ఇల్లా హృదయానికి హత్తుకొని—మెరిసే నీకళ్ళల్లోంచి నీహృదయాన్నీ, ఆత్మనూ చూస్తూ వాటిని నావిగా చేసుకునేందుకు నాశక్తి సంతట్నీ వినియోగపరుస్తా. నేను నువ్వుగామారి, ఏకమై, ఐక్యమై నీలో కలిసి కరిగిపొయ్యేందుకు ప్రయత్నిస్తా"—ఉద్రేకంతో ఆమెను దగ్గరకు లాక్కొన్నాడు.

కొన్ని నిమిషాలవరకూ వారిభౌతిక శరీరాలు నీలాకాశంకిందఉన్నా—వారి హృదయాలూ, ఆత్మలూ పైదో

నుగా ఏవో సౌఖ్యమయ ప్రపంచాల్లో విహరించినయి... గడచిన క్షణాల్ని గుర్తించుకోకుండానే వారిలోకపు వ్యస్తులై—ఒకళ్ళ కళ్ళు నొకళ్ళు పరిశ్నించుకుంటూ వింత నవ్వొకటి నవ్వుకున్నారు.

"సుభా! ఇద్దరమూ దంపతులమైతే?" మాట మధ్యలోనే అందుకొని ఆమె అంది: "మీకు ఎప్పుడూ ఇదేగోల, ఇప్పుడుకామూ? లోకందృష్టిలో, సంఘందృష్టిలో కాకపోతే మాత్రమేం?"

"అదికాదు సుభా! నన్ను సరిగ్గా అర్థం చేసుకో; ఇద్దరిమధ్యా ఒక శాశ్వతసంబంధ మేర్పడాలి. అప్పుడుకాని నీకు గౌరవం ఉండదు. ఆలోచించు: నువ్వొక ధనికుడి భార్యవంటే నీకీ ప్రజలిచ్చే ఉన్నతస్థానాన్ని—"

"నాకా? నాకా?" అని వికటంగా నవ్వి అంది: "నాకు పిచ్చి భ్రమలు పెడుతున్నారు. మీరొక్కరూఉంటే నాకింకేమీ అక్కర్లేదు. నా కెందుకీ మనుషుల ముఖస్తుతులు! నాలోలేని విలువను నాకు ఆపాదిస్తున్నారు. నాకు కులం లేదు; గోత్రం లేదు. ఎవరికీ,ఎప్పుడూ, ఎందుకూపనిరాకుండా పడివున్న నన్ను ఏరుకొచ్చారు; మీరుమాత్రమే నాకిచ్చే గౌరవంతో నేను తృప్తిపడగలను. ఎన్ని పుణ్యక్షేత్రాలు దర్శించి, ఎన్నిగంగాస్నానాలుచేసినా పంది నంది కాలేదుగా! లౌకికంగా వివాహానికి విలువ ఉండొచ్చు. కాని నీతికీ, ఆ విలువకూ ఉత్తర దక్షిణధృవాలకున్నంత దూరంవుంది. ప్రేమకు వైవాహికజీవితమే అవసరమా? నేను లోకం ఎదుట మీకు భార్యనై ఉంటేకన్న ఎక్కువ ఆనందాన్నివ్వ

గలననే నమ్మకం నాకు లేదు."

కొంతసేపు బాగా ఆలోచించి అన్నాడు: "కాదు సుభా! నాకష్టాల్లో సుఖాల్లో—అన్నింటా నీకు సమభాగం కావాలి; అర్ధాంగివైతే ఎంత సులభంగా వీటిని సంపాయించొచ్చు—?"

"ఇంతకు మించిన అధికారం నాకొద్దు. బతకటానికి అవసరమైనంత డబ్బే నాకు చాలు. మీ ధనాన్ని తినే ఇంతమంది జనంలోనూ నేను కూడ ఒక తెనౌతాను. నామాటవినండి... మీరు ఏదో బాధకు అనవసరంగా గురౌతున్నారు."

"సుభా నువ్వు నాకు శాశ్వతంగా కావాలి. 'నా' అనుకునే వాటిల్లో నువ్వొకతె వవాలి..." తన హృదయాన్ని విప్పి చెప్పగల భాష ఇదేనని అతను గాఢంగా నమ్మాడు.

"ఔతాను—ఎప్పటికీ మీదాన్నే ఔతాను. దానికి వివాహబంధమేనా అవసరం? ఆ సంస్థమీద నాకు నమ్మకం లేదు. నాలోని సంస్కారంతో, విశ్వాసంతో, జీవితాంతం వరకూ మిమ్ము నా స్వామిగా ఆరాధించగలననే నమ్మకం నాకు వుంది. నామీద మీకు లేదూ?" ఆచివరి ప్రశ్నకు ఆమెకంఠంలో దీనత్వం స్ఫురించింది.

నమ్మకం! ఇది లేకపోతే ఆమెను తను జేరదీసేవాడేకాదేమో? వేణునవ్వి, "అది లేకపోతేఇంతవరకూ ఇద్దరమూ కలసి ఉండేవాళ్ళంకాదు —" అన్నాడు.

"ఆ నమ్మకాన్నే వృద్ధిపరుచుకోండి. ఇల్లా గడచిపోయే కాలమే మనను ఇంతకన్న గాఢంగా బంధిస్తుంది..."

నిశ్చలంగా అతను క్షీణకాంతుల్తో పశ్చిమాద్రిని ఎగబాకుతూన్న చందమామలోకి చూడసాగాడు.

గట్టిగా గాలివదుల్తూ ఆమె అంది: "నేను రాణించినా, క్షీణించినా మీరేగా నాకుదిక్కు! ఈ అనాథకు ఇంకెవరున్నారు...?"

ఆమెగాయపడ్డదని నొచ్చుకొని, ప్రసంగాన్ని మార్చుతూ వేణు, "లేదులే—సుభా! నీకు నేనూ నాకు నువ్వూ—ఈ జీవితాంతంవరకూ—మనది ఏకప్రాణి—అవునా?" అన్నాడు.

"ఊఁ" అని ఆమె అంతర్వాణి సన్నగా పలికింది.

2

సుభద్ర జ్వరం వేగంలో చలనం కలిగించకపోలేదు. డాక్టర్ కృష్ణారావుమధ్యా తనమధ్యా ఆ చిన్ననాటి స్నేహం ఏ రహస్యమూ లేకుండా చేసింది.

"సుభను ఒక కంటకాయాలి. రెండుమూడురోజులుదాకా నేను ఊళ్ళో ఉండను. ఆమె నా ప్రాణసమానం! ఇప్పుడు నాకామెను చూసే వ్యవధికూడా లేదు—" నవ్వుతూ తలవూపిన స్నేహితుడి భుజాన్ని తట్టి—వేణు స్టేషన్ ముఖం పట్టాడు.

ఆ రెండురోజుల జ్వరం మశూచికానికి 'నాంది' అయింది. తన వ్యాధిని తెలుసుకొని సుభద్ర ఒణకక, తొణకక తనలో తనువికలంగా నవ్వుకొంది. ఆమె సేవకై ప్రత్యేకంగా నియమింపబడ్డ ఇద్దరు దాసీలూ తమ లోపంలేదని చాటుతూనే ఉన్నారు.

డాక్టర్ వచ్చినప్పుడల్లా మెల్లిగా కన్ను తెరిచి, బాధగా చూస్తూ, "వారొచ్చారా?" అనేది.

"లేదు." ఆమెకు ఆ ప్రశ్న; డాక్టర్‌కు ఈ జవాబూ

కలిసిపోతూ మైమరచిపోయాయ్—ఈ కొద్దిరోజుల్లోనూ !

ఆమె ప్రియుడి రాకకోసం ఆతృతపడజొచ్చింది; డాక్టరుకు ఆమె ఆరోగ్యాభివృద్ధినిగూర్చి ఆతృత అధికమైంది.

వేణు రాగానే డాక్టర్ నవ్వుతూ, "ఆమె నీకోసం ఎదురు తెన్నులు చూస్తోంది" అన్నాడు.

"ఆమె ఎల్లా ఉంది?"

"మే—శూచికం! ఒక మాదిరిగా ఉంది—"

డాక్టర్ ఉచ్చారణ తగ్గుస్థాయిలో ఉన్నా వేణును భయం పట్టింది. అతని హృదయంలో రేకెత్తిన తుఫాను లక్షణాల్లో అధికభాగం ముఖంలో నే ముద్రితమయ్యాయ్. ఊహాప్రపంచంలో క్లిష్టమైందాన్ని, ఆవ్యాధితో బొబ్బలెక్కి, న శరీరాకృతితో బాధపడే రోగినీ సృష్టించుకొని కలవరపడ్డాడు. తను అధికానురాగంగా ఆరాధించిన ఆ సౌందర్యమూర్తి ఈనాడు మహమ్మారి కరకు కోరల్లోపడి నలిగిపోవటం తెలుసుకోలేక పోయ్యాడు. ఆమె వికృతరూపంతో తన ఎదుట నిలబడ్డట్టుంది—అతని కళ్లు శూన్యంలో కాల్పనిక వికారాకారాన్నికూడా చూడలేక ఒక్కసారిగా కొన్నిక్షణాలవరకూ మూసుకొన్నాయ్.

విషాదగాత్రంతో అన్నాడు: "ఇప్పుడామె ఎక్కడుంది ?

"ఆ—అద్దెకొంపలోనే! నాద్దువుకాని—వెళ్దామా?"

"నేనా? నేనా ?" అని వికారంగానవ్వి అన్నాడు: "నేను రాలేను—కాదు; రాలేదని చెప్పు—"

"అబద్ధం దేనికి ? ఆమె నీకోసం కలవరిస్తోంది"

"ముందు నాకు చెప్పు—కృష్ణా ! ఆక్రిమి అంటకుండా

వుండేందుకు ఈ లోకంలో ఉన్న రక్షలు—"

డాక్టర్ హేళనగా, పెద్దగానవ్వాడు. "ఫినాయిల్ తాగెయ్ ఉదరగోళమంతా శుభ్రంగా క్లీన్—అయిపోతుంది—"

"నవ్వులుకాదు—నిజం చెప్పు—"

"ఇదేనా నీ భయం? మరేం భర్వాలేదు. ముందు జాగ్రత్త పడ్డాకనే వెళ్దాంలే"

చేతికిఉన్న టీకాల్ని చూచుకొన్నాక వేణు బుర్రతిరుగుడు వేగం కొద్దిగా తగ్గింది. కాస్తఆగి నిట్టూర్చి వేణు, "నేనురాను కాని—"అన్నాడు.

"ఇంత భయమైతే ఎట్లా?"

"భయమో—గియమో! ఎవరి ప్రాణం వాళ్ళకు తీపి—"

"ఇదేం ప్రాణగండంకాదులే! మేము మందులిచ్చే వేషాలు వేసుకొన్నా మానవులమేగా! మాకు మాత్రం వుండదూ ప్రాణంమీద తీపి ?"

"కాదనను-కాని మీకుఅలవాటైపోయింది. ఆపరేషన్లకు కూడా చలించని మొండిగుండెలున్నవాళ్లు మీరు. మీకు హృదయాలున్నా వాటిపైన తాబేటి డిప్పలున్నాయ్! ఇదంతా ఎందుకు ? నేను మాత్రం రాదల్చుకోలేదు—"

"వేణూ! ...పొరపడుతున్నావు! నీ ప్రాణానికి నా ప్రాణం అడ్డమెయ్యనూ? ఆమె కళ్ళు కాయలు కాచేటట్టు నీకోసం వేచి కూర్చొంది."

"ఏమన్నా అననీ—నేను రాను—"

* * * *

"ఇవ్వాళ ఏమన్నా నయంగా వుందా ?"

"లేదు; అంతకంతకు ప్రమాదావస్థలోకిలాగుతోంది. ఇక ప్రాణగండమనికూడా నాకు తోస్తోంది."

కళ్లుమూసుకొని వేణు, "ఆమె జీవించకూడదనే దేవుణ్ణి ప్రార్థిస్తా" అన్నాడు.

డాక్టర్‌ను ఆశ్చర్యమూ, అయోమయమూ ఉక్కిరిబిక్కిరి చేశాయ్. "ఏమన్నావ్?— ఆమె జీవించటం కూడా నీకు ఇష్టంలేదా? ఇదేనా నువ్వనాల్సినమాట? డాక్టర్లకు కూడ హృదయాలు లేంది—నీలాంటివాళ్ళకు."

వేణు నవ్వి అన్నాడు: "ఆమె జీవించి ఏం ప్రయోజనం? ఎవర్ని సంతోషపెట్టగలదు? ఆమె మృత్యువు పాలయితే చాలా అదృష్టవంతురాలౌతుంది—"

"నీ నిఘంటువులో 'సానుభూతి' అనే పదంకూడా లేనట్టుంది. కాపు కాయకుండానే నరికేసే అరటిచెట్టులాగు— ఆమెను చూస్తున్నాను. ఆమె దీనావస్థచూస్తే నాకే జాలేస్తోంది; నువ్వొచ్చావని చెప్పాను ప్రాధేయపడింది, ప్రార్థించింది నిన్నొకసారి రమ్మని. ఈనాటితో ఆమె ఆయువుకూడా నరేనేమో! ఒక్కసారిరా—"

"ఇప్పుడొచ్చేందుకు వీల్లేదని చెప్పు—"

3

మెల్లిగా కళ్లు తెరచి, ఎండిన పెదవుల్ని నాలికతో తడిచేసుకుంటూ ఆమె అడిగింది: "రానన్నారా ?"

డాక్టర్ చూసిన నేలచూపుల్లో ఆమెకు నిరాశాజ్యోతి

స్ఫురించకపోలేదు. వేటకాని అంబుకు గురైన ఆమాయకపు లేడిలాగు చూస్తూ ఆమె అంది: "వారితో చెప్పండి: నేనింక ఎక్కువకాలం బతకనని. గతిలేని నన్ను చేరదీసి, నా జీవితంలో లోటులేకుండా—చేసుకున్న భార్యకన్న ఎక్కువ ఆదరంతో చూసిన ఆయన్ను—యీజీవితానికి కడసారి చూసి, కృతజ్ఞతాపూర్వక నమస్కారంతో మృత్యుదేవతను నాకు నేనై ఆహ్వానించుకుంటాను. ఆయనకే నేను అనవసరమైతే—మీలాంటి పరాయివాళ్ళకేం అవసరం నాకు సానుభూతి చూపటానికి? వారికి హాని చేద్దామనికాదు; వారు నన్ను తాకనక్కర్లేదు; ఈగదిలోకూడా ప్రవేశించనక్కర్లేదు ఒక్కడు—ఆవాకిలిదగ్గర, ఒక్క నిమిషంసేపు నిలబడితేచాలు. ఎన్నోసార్లు నను చంపుకుందామనుకున్నా, ఇంకా పోని యీ కళ్ళకు అది సాధ్యమవటంలేదు... వారికోసం రక్తస్పర్శవున్న ఆత్మబంధువుల్ని, ప్రాణస్నేహితుల్ని కూడా వొదులుకొని, ఆయన పాదాలదగ్గరే నా జీవిత సర్వస్వాన్నీ ఉంచాను. ఆ పాదాలే నన్నుతంతే—నాకింక దిక్కేది? ఈనాడు దిక్కులేని చావుకు గురౌతూంటే—యీ లోకంనుంచి విరమించే ప్రతి ప్రాణీ కోరే—సానుభూతి కన్నీటికే నేను నోచుకోలేదా? ఈ అంటువ్యాధిని ఆహ్వానించుకున్న నేరం నాదా? వారు నా జీవితానికి తోడునీడై ఉంటారని గట్టిగా నమ్మబట్టేగా— యీ నా డింత దుఃఖానికి గురవటం—?

మాట లింక చెప్పలేక కళ్లు రెండూ నీళ్ళతో నింపింది. డాక్టర్ హృదయం ఆ అనాథ ప్రాణిపై అపారమైన జాలితో నిండింది.

డాక్టర్‌కు నమస్కరిస్తూ ఆమె "డాక్టర్‌గారూ! మీ పాదాలమీద పడతాను: మీరు వారికి ప్రాణస్నేహితులు— శ్రమఅనుకోకుండా తుదిసారి వారిని ఇక్కడకు తీసుకొచ్చేందుకు ప్రయత్నించండి—నాకు ఏ బాధా లేదు—వారిని చూడాలనే కోర్కె తప్ప! ఒక్క చూపేగా నేను కోరింది" అని శూన్యదృక్కుల్తో గదిని పరికించింది.

డాక్టర్ లేచి నిలబడి "ప్రయత్నిస్తానమ్మా—"అన్నాడు; ఆమె కృతజ్ఞతాపూర్వకంగా డాక్టర్ వైపు చూసింది.

* * * *

"ఇప్పుడామె మృత్యుముఖంలో వుంది. ఈ చివరిసారి చెప్తున్నాను వేణూ! ఒక్క చూపుకు మాత్రమేగా ఆమె అనర్హురాలైంది? ఒక్కసారి వెళ్దాంపద. ఆమె మృతశరీరానికి నువ్వు కార్చే కన్నీరు అనవసరం—తరువాత పశ్చాత్తాపపడ్డా కూడా లాభముండదు—"

ఆమె మాటలన్నీ చెప్పి, అన్నాడు: "ఇది ఆమె తుది సందేశం! దీన్ని పాలించటం నీ విధి! ఆమె నీకు చేసిన త్యాగానికి నువ్వీమాత్రం కృతజ్ఞతను చూపాలి. నిన్న ఈన్నాళ్లు ఆనందడోలికల్లో ఊపిన వ్యక్తి ఈనాడు నీకు శత్రువైందా? నీ ప్రవర్తన నాకే అగమ్యగోచరంగా వుంది. నీ హృదయం సంస్కరింపబడ్డదనుకొన్నా. నీలో ఏ పశువు పనిచేస్తోందో నా కర్థమవటంలేదు...లే-వెళ్దాం-ఆమె ఇంకా కొద్ది నిమిషాలు మాత్రమే ఈ లోకంలో ఉంటుంది."

వేణుకు గత జీవితచరిత్రంతా కళ్ళముందు కట్టినట్లయింది.

ఆదినాల్లో ఆమె తనను ఎంత సుఖపెట్టింది! ఆమెకు తన హృదయంలో ప్రత్యేకించిన అత్యున్నతస్థానాన్ని కూడా నిరాకరించి తన పాదదాసిగా పరిగణించుకొని సేవచేసింది! ఇప్పుడు...? ఆ వ్యాధి! అంతకన్న పాపంచేసుకొన్న వ్యక్తులు లోకంలో వుండరని తను నమ్మాడు-అసలు ఆతలపులే తనను పిచ్చివాడుగా చేస్తున్నయ్. ఆవలి గట్టులేని ఆలోచనాసాగరంలో అతని ఊహలన్నీ ఒకే నిశ్చయాన్ని సూచిస్తున్నయ్. తన ప్రియురాలి తుదికోర్కెలను చెల్లించలేని తన అసమర్థతను దూషించుకొన్నాడు; చెదరిన హృదయంలోంచి వెలువడ్డ కన్నీటి బిందువులు కళ్లనుంచి బైటపడినై. అది హృదయపరివర్తనని భ్రమపడ్డ డాక్టర్, "వెళ్దాం-" అన్నాడు.

"నేను రాను—ఎందుకు రాలేనో నాకే తెలియదు—"

"మానవుడివి చావుకు భయపడతున్నావ్—"

"నాకు చావంటే భయంలేదు. కాని మృత్యుదేవత ఈ ఒక్కరూపంలో కన్పిస్తే మాత్రం నాకు భయమే!"

"పిరికిపందవు-జీవితంలో దేన్నీ తలకిందులుగా తపస్సు చేసినా సాధించలేవు—" స్నేహితుడి చనువును ఊతగా తీసుకొని, అతన్ని బాధించి, నొప్పించయినా ఆమెను చూపాలనే గట్టిపట్టును డాక్టర్ వదల్లేదు. కాని వేణు మౌనాన్నే సమాధానంగా సూచించాడు.

"ఇంత దుర్బలహృదయుడి వనుకోలా-కృతఘ్నుడివి.ఆమె నీ ధర్మపత్నిఅయినా,తల్లయినా, తండ్రిఅయినా, ప్రియపుత్రుడైనా, ప్రాణస్నేహితుడైనా—ఇదేగా నువ్వుచూపే సానుభూతి?"

"ఏ—మో!"

"రేపు నువ్వు ఇదేవ్యాధితో గుర్రైతే—మేమందరమూ దగ్గరకు వచ్చేందుకు నీలాగే భయపడితే–నువ్వెలా బాధప… తావ్?"

"నాకు తెలియదు"

"నేను ఎన్నిసార్లు ఆమె గదిలోకి వెళ్ళా—నన్నంటనిది నిన్ను అంటుతుందా?"

"నేను—నువ్వు కాదుగా!"

"నీలాంటి పాషాణహృదయాలు లోకంలో ఉన్నార… కోలా–రావా?"

"రా–ను"

డాక్టర్‌కు కోపంవచ్చింది. "ఆమెనూ–ఆమె హృదయాన్ని ఆత్మనుకుండా గాయపరచావు! నీ జీవిత చరిత్రలో ఇది తీరని కళంకం! నీలాటివాళ్ళను గుర్తించి నలుగురూ నవ్వు తారనన్నా ఉండాలి."

ఈ మాటలుకూడా వ్యర్థమై గాలి లో కలిసిపోయాయ్. వేణు చేతులుపట్టుకొని డాక్టర్ అన్నాడు, "ఇదినాకోర్కె–గా చూడు. వాకిలిదగ్గర నిలబడి తిరిగిరావొచ్చు–ఆమె నిన్నంత కన్న ఎక్కువ కోరలేదుగా!"

"అది నాకు చాతకాదు"

ఇవన్నీ గడుసు సమాధానాలని తలచిన డాక్టర్–వేణును గట్టిగా పట్టుకొని జరజరా లాక్కుపోతూ, "బలవంతాన లాక్కుపోతా–" అన్నాడు.

వేణు డాక్టరు పట్టు తప్పించుకొనేందుకు వ్యర్థప్రయత్నం

చేసి, తనను బంధించిన హస్తాల్ని పట్టుకొని వేళ్ళాడుతూ, "నన్ను వొదులు–కృష్ణా! నువ్వు నాస్థితిలోవుంటే తెలిసేది–" అన్నాడు సీరియస్‌గా!

డాక్టరుకు అసహ్యం పుట్టింది. వేణు చేతుల్ని విసిరికొట్టి, "నువ్వొక విచిత్ర వ్యక్తివి" అన్నాడు.

గంభీరంగాచూస్తూ వేణు, "ఆమెతో చెప్పు నన్ను క్షమించమని; ఆమెను ఇంకా ప్రేమిస్తున్నానని" అన్నాడు.

"మాటలో మాత్రమే–!" అని, ఆ అమానుషప్రాణిదగ్గర నిలబడలేక, డాక్టరు నేలను గట్టిగా కాలితో తన్ని చురచుర చూస్తూ, వెళ్ళిపొయ్యాడు.

4

డాక్టరు ముఖంలోని నిరాశను గుర్తించి ఆమె తలవాల్చి, "రానన్నారా?" అంది.

"రా–డట!"

ఇదంతా మరిచిపోదామని గట్టిగా కళ్లుమూసుకుంది; కాని బాధను ఎవరు మరిచిపోగలరు?

నిరాశతో నిట్టూర్చి హృదయవేదనంతా ఇమిడే క్షీణ స్వరంతో ఆమె అంది: "డాక్టరుగారూ! నా పాతికేళ్ళ బతుకూ ఈనాడు బైటపడ్డది! ఈ పదేళ్ళూ అర్థంకాని! ఒక వ్యక్తి నాకీ మృత్యుముఖంలో అర్థమయ్యారు! నేను కనిన కమ్మని కలలన్నీ ఈనాడు భ్రమగా తేలినై! నా జీవితమే వ్యర్థమైంది: ఈనాడు వారు నాకు విధించిన ఈ అమానుష కఠినశిక్ష భరించలేనిది! వారింకా వస్తారనే ఆశతోనే ఇంత

సేపూ పోయ్యే ప్రాణాల్ని పట్టబలవంతాన నిలుపు కూర్చున్నా. పోనీండి–"

ఎడారి వేడిలో మాడుతూ, దాహానికి పీకార్చుకుపోయి–దూరాన కన్పించే ఎండమావుని చూసి భ్రమించి–ఇంకా శరీరంలో మిగిలిన కొద్దిశక్తినీ వినియోగించి పరుగెత్తి, మోసానికి గురై, నిరాశతో కృంగిపోయిన పాంథుడిలాగు ఆమెచూపులు కాంతిహీనమయినై. ఒక సామాన్య మానవహృదయం భరించలేని దుఃఖాగ్ని ఆమె హృదయగోళంలో పెద్దగా ప్రజ్వరిల్లింది. కొనవూపిరిని కూడదీసుకుంటూ మాటల్ని పగ్గి కూర్చుకుని, "ఈ కోరిక ... వారిని–గాయపరిస్తే...నన్ను క్షమిం—చమని చెప్పండి—" అంది.

క్షణక్షణానికీ క్షీణిస్తూన్న కాంతిని ప్రసరింపజేసే ఆమె కన్నులింక ఈ ప్రపంచాన్ని చూసేశక్తిని కోల్పోయాయి. గోడవైపు తిరిగి కడసారి గాలిని పీల్చేందుకు వ్యర్థప్రయత్నం చేసి–ఆమె నిద్రాదేవి కౌగిట్లోకి శాశ్వతంగా ఒరిగింది.

*　　*　　*　　*

"ఆమె పోయింది––" వేణుమౌనంతో అనంతశూన్యంలోకి చూడసాగాడు.

"వచ్చి–చూడు"

"రా–ను"

"ఆమె జీవించి నీకు చేసిన హానికన్న ఇప్పుడేమీ ఎక్కువ చేయదుగా!"

స్నేహితుడి రెండుచేతుల్నీ పట్టుకొని వేణు అన్నాడు "ఈదుర్బలత్వ మేమిటో నాకే అర్థమవదు; దాన్ని విప్పి చెప్ప

కునేందుకు నాభాషచాలదు. ఆమెను వీలైనంత త్వరలో కాటికి జేర్చు–"

"నువ్వు రాక్షసుడివి–"

వేణు కన్నీరు కార్చాడు; అతని హృదయాంతరాళంలో పొంగిపొరలే అంతులేని, వంతులేని విచారవాహినిని చిక్కబట్టుకుంటూ, "అవునే–కృష్ణా! నేను ఆప్రాంతాలకు రాలేకపోయినా–ఆమెను ప్రేమించాను. ఆమె సంగమాత్రమే నేను ఇన్నాళ్ళూ కష్టాల్ని ఎరుగను. ఇప్పుడుకూడా ప్రేమిస్తున్నా".

"కాదు–మిన్నూ మన్నూ ఏకమైనంతగా ఆమెను మదోన్మాదంతో కామించావ్; మోహించావ్; ఆమె ఆత్మనే వంచించావ్. ఆమెనొక యంత్రంలాగా వాడుకున్నావ్–అది నీకు పనికిరానినాడు, దాన్ని లెక్కచెయ్యలేదు. ఆమె ఆత్మ శాంతి లేకుండా–తీరని ఒక్కకోరికతోనే నీపాదాలకిందపడి నలిగిపోయింది. ఆమె బూడిదైనా నీకు లక్ష్యంలేదు — ఇదే నా ప్రేమ?"

వేణు నిట్టూర్చి అన్నాడు: "నిజం కృష్ణా! ఈమాటలు నాహృదయంలోంచి వస్తున్నాయ్. నేనామెను అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీకూడా ప్రేమిస్తున్నాను–"

"నీది ప్రేమకాదు. ప్రియురాలికోసం ఏమీ, ఏదీ త్యాగం చెయ్యలేని నువ్వు ప్రేమకు అనర్హుడివి. నీ ప్రేమను నీకు నువ్వే రుజువు చేసుకోలేకపోయ్యావ్–"

"కాని, ఇదినాలాటి సామాన్య మానవప్రాణికి అసాధ్యమైన, అతీతమైన విషమ పరీక్ష!" అని వేణు చిన్న కుర్రాడిలాగు వెక్కి వెక్కి ఏడ్వసాగాడు. —అక్టోబరు 1940.

మనిషి

ఎన్నాళ్ళనుంచో ఆవిషయం వాణ్ని అడిగి తెలుసుకోవాలనుకుంటూ ఉండేవాణ్ని. పెళ్ళి అయినప్పటినుంచీ, ప్రభాకరంలో ఏదో వింతమార్పు కనిపించింది. మరీ భార్య కాపరానికి వచ్చాక, ఏదో అసంతృప్తి మాత్రం వాడి ముఖంలో స్పష్టంగా కనిపించేది. సంసార జీవితంలో మొదట్లోనన్నా కనిపించే ఉత్సాహం వాడిలో ఎంత వెతకినా కనిపించక పోవటం నాకు ఆశ్చర్యకరమే అయింది.

నేను ఊహించ గలిగినన్ని కారణాల్ని ఊహించాను; వాడి పరిస్థితులన్నీ ఒకటికి పదిసార్లు పరామర్శ చేసుకు చూశాను. కాని ఏ ప్రత్యేక కారణం వాణ్ని యీస్థితికి లాగుతోందో నాకు అంతుపట్టలేదు.

"ఎందుకూ ఎప్పుడూ దిగులుగా ఉంటావ్?" అన్నాను, ఒకనాడు. ఇక ఊహించి లాభంలేదనీ, వాణ్ణే అడిగి తెలుసుకోవటంకన్న వేరు మార్గం లేదనీ నిశ్చయించుకొన్నాను.

"ఏమీలేదు—" అని తప్పించుకోవాలని చూశాడు.

నేను అంతటితో వదలక "సరిగ్గా చెప్పు! ప్రతి జీవితానికీ ఏదో వొకలోటు ఉండనే ఉంటుంది. కాని, కొన్ని సమస్యల్ని లోపాల్ని సర్దుకునే అవకాశంకూడా ఉంటుంది. నీకు నువ్వే ఏదో బాధగా ఉంచటం నన్నుకూడా ఒకవిధంగా బాధిస్తూనే ఉంది." అన్నాను.

వాడు ఏదో అనుమానంగా నాకళ్ళల్లోకి చూసి, తరువాత నిశ్శబ్దంగా ఆకాశం వైపు చూడ సాగాడు.

"నాదగ్గర దాచాల్సినంత పెద్ద కారణమా?" అన్నాను.

"ఊహుఁ." అన్నాడు, వినపడీ వినపడనట్టుగా.

"ఇంక చెప్పరాదూ? ఏదన్నా మందుందేమో వెతకేందుకు నేను సహాయపడతానుగా?" అని ధైర్యం చెప్పాను.

కాస్త ఆగి మళ్ళీ "కానీ...చెప్పు—" అని హెచ్చరించాక, చెప్పేది తను కాదన్నట్టు వేరొక దిక్కు చూస్తూ, "ఏంలేదు. నాభార్య విషయం—" అని ఆగాడు.

ఏం? వాడి భార్యకేం? అందమైనదే! పెద్దింటినుంచి వచ్చిందికూడా. నలుగురితోనూ భుజాలుకలిపి తిరగగలిగే చాకచక్యం ఆమెలో లేకపోయినా, ఎవర్నీ నొప్పించకుండా తన పనేదో చూసుకుపోగల మనిషి. ఆమె అణకువ చూస్తే ఉత్తమ ఇల్లాళ్ళలిస్టులో జమవెయ్యక తప్పదు. విశేషించి ఆమె మాకు దూరపు బంధువుకూడాను. నేను విన్నంతవరకూ, నాకు తెలిసినంతవరకూ ఆమె చాల మంచిది. ఇంక వీడు చెప్పేదేమిటి?

"నీభార్యకేం?" అన్నాను, మామూలు ధోరణిలోనే.

వాడికి కాస్త ధైర్యం వచ్చిందనుకుంటాను; గొంతు సవరించుకొని "అదేం ఖర్మమో కాని ఆ పెళ్ళయిన నాటినుంచీ నాకు చెడ్డరోజులేరా!" అన్నాడు.

"అంటే?" అన్నాను, అర్థమవక.

"పెళ్ళయిన సంవత్సరమే—ఎన్నడూ తప్పి ఎరగని నాకు బి.యే. పరీక్ష పోయింది..." ఆగి, నాముఖంలోకి చూశాడు, సరిగ్గా ఆమాటల్ని జీర్ణించుకున్నానో లేదో నన్నట్టు.

నవ్వాలో ఏడవాలో నాకు తెలియలేదు. మెల్లనే సట్ట

రానికోపం వచ్చినా, సౌమ్యవాదం చేసి వాణ్ణి ఒప్పించాలనే పట్టుదలవల్ల, ఏభావాన్నీ వ్యక్తీకరించలేదు.

"ఐతే, పరీక్ష పోవటం ఆమె తప్పేనంటావా?" అన్నాను.

"అనను... మొదట్లో నేనూ అట్లాగే సరిపెట్టుకున్నాను"

"మరి?"

"చెప్తే నమ్ముతావో లేదో కాని... ఆనాటినుంచే కుటుంబానికి అరిష్టం చుట్టుకుంది. ఐదు సంవత్సరాలనుంచీ కోర్టుల చుట్టూ తిరుగుతూ, అంతులేకుండా డబ్బు ఖర్చు పెడుతూ, తప్పకుండా గెలుస్తామనుకుంటూన్న దావా కాస్తా పోయి పాతికవేల ఆస్తి కాస్తా క్షవరమైపోలా?"

"అందుకు ఆమె బాధ్యత ఏముందీ?"

"లేకపోవచ్చు. కాని కొన్ని జాతకాలుంటయ్యే—మనిషి బతుకును అధోగతికీలాగేస్తయ్. భార్యజాతకం భర్తకు అనువర్తించటాన్ని ఏనాడో పెద్దలే రాసిపెట్టారు. మొదట్లో నేనూ వీటిని నమ్మేవాణ్ణి కాదు...... కాని జీవితంలో ఇంతగా బాధపడుతూ, ఇన్ని దృష్టాంతరాలు కనిపిస్తూంటే ఇంకా ఎల్లా నమ్మకుండా ఉండగలను?"

"ఇంకా?" అన్నాను, వాడిధోరణిని ప్రోత్సహిస్తూ.

"ఆమె కాపరానికివచ్చి ఇంట్లో కాలుపెట్టింది... నాయనా, ఎన్ని అవస్థలు పడాలో అన్నీ పడుతున్నాం. రావాల్సిన బాకీలు రావు; ఇవ్వాల్సినవి ఆగవు... ఎంత పలుకుబడితో ఉద్యోగానికి ప్రయత్నంచేసినా నిష్ప్రయోజనమౌతోంది-"

ఇంక లేవా జీవితంలో అపజయాలు? తన ప్రయత్నాలలో, తన తప్పులూ, తన అదృష్టమూ ఎందుకు నీకు ఇతర్ల మీదికి

తోస్తాడు? ఇంక ఆపకపోతే వీడి ధోరణికూడా ఆగేట్టు లేదు.

"పెళ్ళినాడు ఐదువేల కట్నం తీసుకురాగలిగినప్పుడు ఆమె అదృష్టవంతురాలేగా?" అన్నాను.

"కాదురా—" అన్నాడు.

"పోనీ, నీ దురదృష్టమే ఆమె అదృష్టాన్ని పాడుచేసిందని ఎందుకనుకోవు?"

"ఎట్లా? ఇదివరకు నా పరిస్థితులన్నీ ఆమె రాకతో తారుమారయినయ్... నీకు అర్థమవదు. పొద్దున్నే లేచి ఆమె ముఖం చూస్తే చాలు—ఆనాడు విధిగా అవ్వాల్సిన పనులుకూడా ఎదురుతిరుగుతయ్—"

"నీ నమ్మకం అపాయపు పొలిమేరలు దాటుతోంది—"

నేను నవ్వటం మొదలుపెట్టాను. వాడికి కోపం వచ్చిందనుకుంటాను.

"పైవాళ్ళకు నవ్వులాటగానే ఉంటుంది. నాకు తెలుసు—యీ కారణాల్ని ఎవ్వరూ నమ్మరని; పైపెచ్చు నన్ను ఎగతాళి చేస్తారనికూడా ఎరుగుదును. అందుకనే ప్రాణస్నేహితుడివైనా ఇన్నాళ్లూ నీకు చెప్పకుండా దాచాను. తీరా చెప్పాక-ఎందుకూ ఆ నవ్వు?"

వాడి కోపానికి నా నవ్వు భయపడ్డది.

"నువ్వు నా స్థితిలో వుంటే అర్థమయ్యేది" అన్నాడు.

ఇంక వాడితో ఈ విషయాన్ని వాదించటంకన్నా నేను ఊరుకోవటమే అప్పటికి మంచిదిగా కనిపించింది. ఇంతవరకూ జరిగిన సంభాషణను మరిచిపోయినట్టుగానే నటిస్తూ, ప్రస్తావనను

మార్చి, ఆ సాయంత్రానికి విడిపోయ్యాను.

కాని ప్రభాకరాన్నిచూసి జాలిపడ్డాను. ఎంత ఆలోచి చినా ఆ జాలిని ఎల్లా వెల్లడించాలో నాకు అర్థం కావటం లేదు. వాడు చెప్పిన విషయాలన్నీ నెమరు వేసుకున్నా [illegible] అదృష్టాదృష్టాల్ని భరించేందుకు భార్యల బాధ్యతకూడా వుందనే విషయం కొత్తగా కనిపించింది. వాడు ఇంకా ఎన్ని విధాలుగా నాకు రుజూచేసినా, ఆ జాతకం బాపతు కీలక మేమిటో నాకు అర్థమవదు. వాడు నమ్మిన యీవిషయాన్ని నేను నమ్మనూలేను. పూర్వాచారాలమీద వాడు చేసిన తీవ్రవిమర్శ, జ్యోతిషంమీద వాడుచూపే అపనమ్మకమూ, పిచ్చిపిచ్చి సిద్ధాంతాలమీదా, ఆచారాలమీదా, వాడు కన పరిచే అగౌరవమూ—అన్నీ ఏమయ్యనై? పైకి ఏవిధంగానూ కనిపించకుండానే, ప్రభాకరం ఇంత మార్పుతో యీనాడు నాకు కనిపించటం ఆశ్చర్యమే అయింది.

వాడి నమ్మకాన్ని పోగొట్టగలిగేశక్తి నాలో లేదు. "నీక అనుభవంలేదు" అనే వాదనను తీసుకొచ్చాడంటే నేను ఓడిపోతాను. ఇంకే విధంగానూ వాణ్ని ఒప్పించటం [illegible] అసంభవం. ఇంకో రకం సమస్యయితే ఫరవాలేదు కాని, కేవలం నమ్మకంమీద ఆధారపడ్డదాన్ని పోగొట్టట [illegible] మాటలా? అయినా యీ సమస్యతో నేనెందుకు బాధ పడాలి?

ఆ [illegible] ధాన్ని ఎంత వదులుకుందామన్నా, [illegible] నా మనస్సు అటువైపే లాగుతుంది. ఆ [illegible] నాకు కావ లసిన వాళ్ళవటమూ, వారు సౌఖ్యపడటమే నేను కో [illegible]

[illegible]మూ ఇందుకు కారణాలై ఉంటయ్యేమో?

[illegible] లోపాయికారీగా కనుక్కుంటే— వీడు ఇంట్లో కూడా ఆమెను సరిగ్గా చూడడట! చీటికీ మాటికీ ఆమె [illegible] కసురుకుంటాడట. ఇంట్లోని మిగతా వాళ్ళుకూడా ఇదే ధోరణట! ఆమెమాత్రం అన్నింటినీ భరిస్తూఊరుకుంటుందట!

ఇది మరీ వింతగా తోచింది. అందరూ నమ్మితే ఆమె [illegible]తేం కాను? జీవితాంతంవరకూ కలిసి మెలిసి ఉండాల్సిన భార్యాభర్తల్లోనే యీ విభేదం వస్తే— ఇంక ఆ కాపరం సంగతి అడగనా?

ఎంత చెప్పినా ప్రభాకరం వినేరకం మనిషి కాదని నాకు తెలుసు. ఐనా, ఇంటి విషయాల్లో మధ్య నేనెల్లా కల్పించు కొని యీ ఉరితాటిని మెడలో వేసుకోని, ముందు మా [illegible] స్వస్తి చెప్పకోను?

ఎంత [illegible] చినా అది నురపురాని విషయమైంది. [illegible] తన [illegible] సంతట్నీ అదృష్టం [illegible] ఇంకో వ్యక్తి భుజాలమీద [illegible] పేడి [illegible] మేమిటి? ఏదో పిచ్చి కోపం [illegible] ఏం చెయ్యను? ఎట్లా రుజూ చెయ్యను? కాలులో విరిగిన ముల్లులాగు కలుక్కు లుక్కు—నే యీరకంవిష యాన్ని ఎల్లా [illegible]రిచిపోను?

2

ఒక సంవత్సరం గడిచింది; కాని ప్రభాకరం యేమీ మారి నట్లు కనిపించదు. రోజురోజుకూ వాడి ఆందోళన ఎక్కువౌ

తోంది.

ఒక మధ్యాహ్నం నాదగ్గరకు వచ్చాడు. వాడి ముఖం మీది నవ్వు చూసేప్పటికే ఏదో మంచివార్త వచ్చిందని గ్రహించాను.

"చూశావ్రా—ఆమెను కానుపుకు పంపాను; ఇటు సర్వీస్ కమీషన్ పరీక్షలో పాసయ్యాను. ఇదివరకు నువ్వు నమ్మలేదు..." అని ఆ కాగితాల్ని నా ముందు పడేశాడు.

నే నేమీ మాట్లాడలేదు. మరొక వారానికల్లా వాడు ఉద్యోగంలోకి వెళ్ళిపోయాడు. ఈ నిదర్శనాన్ని ఆధారం చేసుకొని, వీడికోసమని ఒక్కసారిగా నే నెల్లా మారను?

మరొక నెల గడిచాక—అనుకోకుండా ఒక సాయంత్రం మళ్ళీ నాదగ్గరకు వచ్చాడు. వాడి ముఖంలో ఏ భావమూ స్పష్టంగా లేదు.

"ఏమిటి విశేషం?" అన్నాను.

" మా ఆవిడ పోయింది" అన్నాడు.

"ఆఁ" అన్నాను ఆశ్చర్యపడుతూ.

ఆమె మృత్యువు వాణ్ని ఆందోళనపరచలేదు. చావసిద్ధమైన ముసలివాళ్ళు పోతే కలిగే బాధకన్న ఎక్కువ బాధకు వాడు గురవలేదు. ఇష్టంలేని వ్యక్తి పోవటంవల్లనే వాడు లెక్కచెయ్యలేదేమో?

"ఆమె పోయినందుకు నేనంత విచారించను...కాని..."

నేను వింటూ ఊరుకున్నాను.

"పొయ్యేది ఊరకనే పోయిందీ? ఒక కొడుకునుకూడా నా మెడకు చుట్టి మరీపోయింది."

అదా వీడి విచారం? బతికిఉండి ఆమె వీడికి చేసిన హానికన్న, చచ్చి చేసిన హానే ఎక్కువన్నమాట!

"నువ్వా విషయాన్ని గూర్చి బాధపడటం దేనికి?"

"వాణ్ణి ఎట్లా పెంచను?"

"రెండోపెళ్ళి చేసుకో—" అని సలహా ఇచ్చాను.

"ఈ సత్రకాయ ఒక డుండే......పిల్లనిచ్చేవాడు దొరకొద్దూ?"

ఎవ రెట్లా పోయినా, మానవుడు స్వసౌఖ్యంకోసం పడే తిప్పల్ని, పాసం విప్పి చెప్పాడు. ఆమె వీడిపెళ్ళికే ఆటంకాన్ని సమకూర్చిపోయింది. ఏమైనా నాదృష్టిలో, ఆమె యీ దురదృష్టానికి బాధ్యురాలనటంకన్న, పోవటంవల్లనే అదృష్టవంతురాలైంది.

"తరువాత ఆలోచించుకోవచ్చులే—" అన్నాను.

"అదే..." అని ఊరుకున్నాడు.

మరొకనెల గడిచాక ఇంకోచిత్రం జరిగింది. అకాత్తుగా ప్రభాకరం మళ్ళీ నాదగ్గరకు వచ్చాడు, ఏదో తాజావార్తను తెచ్చిన విలేఖరిలాగు.

"ఏమిటి?" అన్నాను, వాడి ముఖంలోని తొందరను చూసి.

"మా బావమరిది పోయ్యాడు—" అన్నాడు, కనిపించీ కనిపించని చిరునవ్వుతో.

నేను ఆశ్చర్యపోయ్యాను. పాపం, వాళ్ళ కుటుంబానికి మిగిలిన ఒక్కడుకూడా పోయ్యాడన్నమాట!

ఇక వీడిముఖం ఎందుకు తేటగావుందోకూడా నేను

ఊహించగలను. మామగారిది నలభై వేల రూపాయిల ఆస్తి వీడికి రాబోతోంది.

"సరే...మంచి అదృష్టవంతుడివే" అన్నాను.

వాడు ఒప్పుకున్నట్టు తల వూపాడు. నాకు ఇంకో అనుమానం కూడా తీరలేదు.

"ఇంతకూ నీ భార్య అదృష్టవంతురాలేనా?" అన్నాను.

ఈమాటతో వాడు సిగ్గుపడతాడనుకున్నాను. కాని మామూలు ధోరణిలోనే, "అదే దేముందిరా? అది పుట్టింటికి కానుపుకని వెళ్ళిందో లేదో, వాళ్ళకు అరిష్టం వచ్చె—" అన్నాడు.

ఇంకేం—అసలే పిల్లకూడా వీడి దృష్టిలో నష్టజాతకురాలే! వీడి నమ్మకం [illegible].

"సరే...నీ రెండో పెళ్ళిమాట ఏమిటి? ఈమధ్య ఎక్కడో సంబంధం కుదిరిందని విన్నాను?" అన్నాను.

"కుదిరింది...కాని ఎట్లా చేసుకోను?"

"ఏం?"

"ఆస్తంతా మామగారిదేగా? నేను ఇంకో పెళ్ళి చేసుకొని ఆ స్త్రీతో ఎట్లా కాపురం పెట్టుకోను? మామగార్ని [illegible] పెట్టి వుంటే మంచి ఛాన్సు వుంటుంది గాని—"

నాకు ఒళ్ళు మండి, "అంతేలే...నువ్విప్పుడు పెళ్ళి చేసుకుంటే ఆ వచ్చే భార్య కూడా దురదృష్టాన్ని నీకోసం తీసుకొచ్చి, మీ ఇంట్లో దింపుతుంది." అన్నాను.

వాడు తెల్లముఖం వేసి, గట్టిగా ఊపిరిపీల్చాడు.

—ఏప్రిల్, 1942.

తప్పకు దారి

వచ్చిన పదిరోజులలోనే రాజారావుకూ, నాకూ పెద్ద స్నేహితమైంది. రోజూ ఇద్దరమూ షికారు వెళ్ళేవాళ్ళం, అనేక విషయాల్ని చర్చించుకోవటమూ జరుగుతూ వుండేది.

ఒకరోజున, కొత్తపేటవేపు ఇద్దరమూ బయలుదేరాం. ఒక సందులోపడి నడుస్తూండగా ఆమె కన్పించింది. మిగతా స్త్రీలకన్న విశేషం ఏదో ఆమెలో ఉండకపోతే, మా ఇద్దరిదృష్టినీ ఒక్కసారిగా ఆకర్షించి, నడుస్తూన్న వాళ్ళను ఒక్కసారి రోడ్డుమీద నిలబడేట్టు చెయ్యలేకపొయ్యేదే. మగ ఆమె అందమో, శరీరాకృతిలోని ప్రత్యేకతో, పురుషుడికి అనవసరమైన ముఖకళో, కళ్ళలోని మెరుపో—ఏదో కాని... కొన్ని క్షణాలవరకు నన్ను నేను మరిచాను. భావకవుల ప్రేయసులూ, కథకుల అపరూపసౌందర్యమూర్తులూ కలిసి ఆమెలో తాండవించారు.

ఈమె ఎవరు? ఇలా వాకిట్లో నిలబడి ఏ అదృష్టవంతుడికోసం ఎదురు చూస్తోందో? [illegible] లోకంలో ఏమైనా ఉంటుందా? ఇలాంటి ప్రశ్నలు నాలో రేకెత్తినయ్. రాజారావులో కూడా నేమో?

ఒక్కసారిగా, ఇద్దరమూ ఒకరిముఖం ఒకరం చూసుకున్నాం. ఉన్నట్టుండి, నడిరోడ్డుమీద ఏవిధమైన కన్పించే కారణమూ లేకుండా, ఇద్దరమూ ఇలా నిలబడిపొయ్యామేమి అనే ప్రశ్న—ఆశ్చర్యాన్ని తోడు తెచ్చుకొని, ఒకరినొకరం

చూపుల్లోనే ప్రశ్నించుకునేట్టు చేసింది. కాని ఇది మనతప్పు కాదనీ, మానవులందరికీ ఊపిరి పీల్చటం అంత సహజమైందనీ, విశేషించి ఇద్దరమూ ఒకరికొకరం దొంగలుగా పట్టుబడ టంలో విశేషత ఉండదనీ—ఒక నిర్ధారణ, మాటలేమీ మధ్య జరగకుండానే, ఇద్దరిలోంచీ చిరునవ్వుతో బైట పడ్డది.

ఎటొచ్చీ, మా దారిన మేము పోవటమొక్కటే మిగిలింది. కాని ఆమె ఏదో ఆశపడుతూ, మా తెల్లమొగాలవైపు వింతగా చూస్తోంది.

ఇంతలో ముసలామె—ఆ చీకటింట్లోంచి బయటికివచ్చి, మమ్మల్ని చూసి, "ఎందుకే అమ్మాయ్? ఊరికే నిలబడితే ఏంలాభం? కావాల్సినవాళ్ళూ, రసికులూ వాళ్ళంతటవాళ్ళే వస్తారు కాని—రోడ్డున పడిచే ప్రతివాడూ...అర్హుడేనా?" అంది, మాకు వినబడాలనే కాబోలు!

మాకు గుండె ఆగినట్లయింది. ఇంతా చూస్తే, ఆమె ప్రబంధ నాయకీ కాదు; భావకవుల సౌందర్యమూర్తీ కాదు. వాస్తవిక ప్రపంచానికి సంబంధించిన వేశ్యాసుందరి! నాలో రేకెత్తిన సమస్యలన్నీ ఒక్కమాటతోనే పరిష్కరింపబడినయ్. ఆమె పొందుకు కుతూహలపడేకోర్కె—డబ్బుంటూ ఉంటేచాలు—తీరుతుంది : మిగతా ప్రేమా, గీమా, అర్హతా, అనర్హతా - ఏటితో పనేలేదు. ఐనా, ఆ హృదయంలో ఏముందో తెలుసుకునే శక్తిలేని యీ మానవులకు. హృదయం పైభాగమే చాలేమో ?

... కాని, యీ సమయంలో, రాజా నాకు పెద్ద అడ్డంకి

అయ్యాడు. నాకు నిజానికి ఇంతవరకూ వేశ్యలమీద మనస్సు పోనూలేదు. వారితో మాట్లాడే విధానమూ తెలియదు; ఐనా ఎప్పుడో ఒకప్పుడు "మొదటిసారి" అవాల్సిందే కనుక, అది ఇప్పుడే అయినా ఇబ్బందిలేదు. ఇంతవరకూ వేశ్యల్ని గూర్చి విన్నమాటల ఆధారంతో ధైర్యంగానే కార్యరంగా నికి దూకవచ్చు. డబ్బుకు పెద్దప్రశ్నకూడాలేదు. ఇంతకూ రాజా ఒక్కడే సమస్యయ్యాడు.

ఇరవై రోజుల స్నేహంలోనూ రాజా చాలా నీతిపరుడని నాకు గ్రాహ్యమైంది. గంటలతరబడి మేము మాట్లాడు కున్నాం కాని, యీ వ్యభిచార ప్రశంసే ఎన్నడూరాలేదు; ఒకవేళ ఎప్పుడన్నా దాని సరిహద్దులకువస్తే, రాజాచూపే విముఖతే, అతనిమీద నాకొక ప్రత్యేక గౌరవాన్ని సంపా యించింది. అందుకనే రాజాదగ్గర నేను జాగ్రత్తగా ఉండ టాన్ని నేర్చుకున్నాను. నాకసలు ఆ దుర్బుద్ధులు లేకపో యినా, మాటవరసలో ఏమన్నా దొర్లితే మాత్రం — రాజాదృష్టిలో తక్కువౌతానేమోనని భయంగా ఉండేది.

అలాటి నేను — యీ సమయంలో మొదటిసారిగా ఏమాత్రం చలనాన్ని చూపినా, రాజా తప్పకుండా నన్నొక వేశ్యాలోలుడిగా జమకడతాడు. మొట్టమొదటిసారి యీ జాతి స్త్రీకోసం చేసే ప్రయత్నం—రాజాకు తెలియకా, ఒక వేళ తెలియజెప్పినా నన్ను అతను నమ్మలేదని నేనుపడే బాధా—ఇంతకూ యీ నింద నా నెత్తినే అతను వేసే అవకాశాన్ని ఇయ్యటమూ — యీ గోలంతా చాలా

వుంటుంది.

"మనం రసికులం కాదట! ఇంట్లోకి వెళ్లాం— ఛీ" ఉక్రోషంతోనో, లేక ఉక్రోషాన్ని బాగా నటిస్తూనో అన్నాడు రాజా.

నా అసలే బోగంది ... అందుకని అసలు రసికత్వమంటే ఏమిటో, అనుభవపూర్వకంగా, తెలుసుకున్న దన్నమాట. ఆమె ముందు మేము అరసికులంగా వ్యవహరింపబడటం, నిజానికి ఎంతో అవమానం! మా రసికత్వాన్ని, ముఖంలోనే చూసినట్లు మాట్లాడటాన్ని భరించటం — రసికత్వంలో కొద్దో, గొప్పో ప్రవేశంవున్న మమ్మల్ని నిష్కారణంగా అనటం — నాలోకూడా ఉక్రోషాన్ని పురిగొల్పకపోలేదు. అసలు ఆ మాట అనేందుకుకానీ, అంటూండగావిని, "నిజమే" నన్నట్లు తలతిప్పి, యీ చపటల ఎదుటవుండటం తనకు పట్టనట్లే—చర్రున వెళ్ళిపోవటంలో మాకు సూచించే హాస్యాస్పద నిరూపణకుకానీ — ఆమె అర్హురాలుకాదని ఎల్లాగైనా సరిపెట్టుకుంటే, ఒకవిధంగా సరిపోతుంది; కాని, నిజంచెప్పాలంటే— ఆ ఇంట్లోకివెళ్ళి, ఏదో మాటల సందర్భంలో, ఆమెను మరికాస్తసేపు చూస్తూ, మాట్లాడుతూ ఆనందించవచ్చనే నాకు తెలియనివాంఛ నన్నందుకు ఒప్పుకోనీలేదు. అందులోనూ రాజాయిచ్చిన ప్రోత్సాహంకూడా నాలో పనిచేసింది.

అతను నా సమాధానానికూడా ఆగకుండా, ముందడుగువేశాడు. ఇక, ఆమెదృష్టిలోలాగే, ఇతని దృష్టిలోకూడా నేను అరసికున్నవుతానేమోననే భయం నన్ను ముందుకు

తోసింది. అసలు ఇదంతా తమాషాకు చేసేపని; ఈ నాటకం ఆడటంలో మాకు కావల్సింది ఆత్మతృప్తికాని, ప్రమాదాల్లోకి వెళ్ళటంకాదు. ఒక్కడుగు ముందుకుపడేప్పటికే — ఆమె ద్వారంలో నిలబడి, మా రాకకోసమే ఎదురుచూస్తున్నట్లు మమ్మల్ని ఆహ్వానించేందుకల్లే చిరునవ్వు నవ్వింది.

నేను వీధిలోకి అటూ, ఇటూ ఒకసారిచూసి, నన్నెరిగినవాళ్ళెవరూ చూపుమేరదూరంలో లేకపోవటాన్ని నా అదృష్టాల్లో జమవేసుకుంటూ — ఎల్లాగో కళ్ళుమూసుకొని రాజాను అనుసరించాను,

ఇద్దరమూ కూర్చున్నాం. కాని ఏం మాట్లాడాలో, ఎల్లా మాట్లాడితే, ఆమె నన్ను అనుభవజ్ఞుడిగా తీసుకుంటుందో, నాకు అర్థంగాక, మౌనమే మేలుగాతోచి, కార్యభారాన్ని రాజామీద వేస్తూన్నట్లు అతనివైపు చూశాను. రాజానవ్వి, ఒక నిమిషం ఏదో ఆలోచిస్తూన్నట్లు నటించి, తరువాత ఆమె ముఖంలోకి చూస్తూ "ఏం?" అన్నట్లు కనుబొమల్ని ఎగరేశాడు.

"రాత్రికి ఉంటారా?" అంది ఆమె.

మా ఇద్దరికీ ఇదివరకు ఇలాటి అనుభవంలేదని ఆమెకు తెలియదు కాబోలు! ఒకవేళ తెలిసినా, యీ కప్పుకిందికి వచ్చాక అందరూ ఒకటే అవుతారనే గాఢనమ్మకమేదో ఆమెకు ఉండివుంటుంది.

నేను గుడ్లప్పగించి, పల్లెటూరివాడు కొత్తగా టాకీ చూస్తున్నట్లు, కూర్చున్నాను. వారిమధ్య జరిగిన సంభాషణేమీ నా చెవికి ఎక్కలేదు. రాజా లేచేదాకా, నేనెక్కడ

స్తున్నానో కూడా గ్రహించుకోలేకపోయ్యాను. విధిలేక, అత్త
నితోపాటే నేనూ లేచాను. ఆమె నవ్వుతూ ద్వారందాకా
సాగనంపింది. ఎల్లాగో రోడ్డుమీద పడ్డాం. 'నన్నెవ్వరూ
చూడలేదులే!' అని నాకు నేను చెప్పుకున్న సమాధానం,
యీపాపాన్ని చాలా వరకు నరికిపారేసింది.

ఐదారు నిమిషాలవరకూ ఎవ్వరమూ మాట్లాడకుండా నడిచాం. బహుశా ఇద్దరమూ ఒకే విషయాన్నిగూర్చి, వేరు వేరు విధాలుగా మాలో మేమే విమర్శించుకుంటున్నామేమో?

హఠాత్తుగా నాకు గుర్తొచ్చింది...అక్కడ రాజా ఆమెతో ఏంమాట్లాడినట్టూ? నన్ను ఇంతగా ఆకర్షించిన స్త్రీని గూర్చిన విశేషాల్ని వినటం, మళ్లీ ఆ వినటంలో నాఅంతట నేనే కుతూహలాన్ని చూపకుండా వుండటం—అవసరంగా తోచింది.

భరించరాన్ని మౌనాన్ని తోసేస్తూ, "ఏంమాట్లాడవ్?" అన్నాను.

'నువ్వువినలా?' అన్నట్టు నావైపు చూసి, "ఏముందీ! రాత్రికి పాతిక రూపాయిలు కావాలట!..." అన్నాడు.

"నువ్వేమన్నావ్?

"వస్తాలెమ్మన్నా..."

"మరిమాటెందుకిచ్చావ్?"

"అడ్వాన్సు ఇవ్వలేదుగా! నోరుంటే ఖర్చుకాని మాటల్ని ఎన్నింటిని వదుల్తేమాత్రమేం?" అన్నాడు.

అంటే—నిజానికి రాజుకు నాలాగు ఆ వెధవ ఉద్దేశమే

లేదన్నమాట! ఇంకా నయం; ఏకాస్త తొందరపడి, నా కోర్కెను సూచించినా తరువాత వేలు కొరుక్కోవాల్సి వచ్చేది.

"వెధవ వేశ్యలు!" అన్నాను. ఆమె సంసారస్త్రీ ఐతే మన రసికత్వమూ, ధైర్యమూ అనేకరెట్లుగా నిరూపించబడి, గర్వపడేట్టు చేసేదన్నట్టు.

"కాక? ఇంటిదగ్గిర పండంటి భార్యలున్న మనకు వేశ్యలెందుకూ? ఏదో తమాషాకు చేశాం కాని, ఇంత చదువూ చదివి, చివరకు వేశ్యవలలో పడతామా?"

"డబ్బుకుడబ్బూ, ఆరోగ్యానికి ఆరోగ్యమూ దర్శించుకొని—" అన్నాను, అదెంత నీచమైన స్థలమో, విషపు నవ్వుల్తో సూచిస్తూ.

"ఏం బతుకోయ్—వాళ్ళది – ఎంత అందమైతేమాత్రం వేశ్యన్నాక, ఆమెకు విలువ వుంటుందీ? అదీకాక, యీ కరువుకాలంలో ఐదు హస్తాలట! ఐదుహస్తాలు!" అని రాజా కుడిముంజేయి జాపాడు.

తరువాత, వేశ్యలు లోకంలోకల్లా విలువలేని వ్యక్తులనీ వారితోడి స్నేహం ఆ నీచతను, విలువలేనితనాన్నీ—మంచి వాళ్ళకుకూడా ఒద్దన్నా ప్రసాదించకమానదనీ, అసలు ఆ వేశ్యలపైని తలపే మాలాంటి సత్ప్రవర్తకులకు కళంకాన్ని తెస్తుందనీ ఇద్దరమూ ఏకగ్రీవంగా తీర్మానించాం: ఆసాయంత్రం ప్రాముఖ్యతగొన్న విషయం ఇదొక్కటే!

2

సాయంత్రం దీపాలుపెట్టేసరికల్లా రాజా ముఖంలో వ్యాకులతతో నా దగ్గరకు వచ్చాడు.

"ఏమిటీ విశేషం?" అన్నాను.

"మా అత్తగారికి ప్రాణంమీదికి వచ్చిందని నాకోసం మనిషివొచ్చాడు—"

"వెళ్ళు—యీబండికే" అన్నాను.

రాజా కాస్త ఆగి, కొంచెం అనుమానంతో మెల్లిగా అన్నాడు: "నాదగ్గరేమీ డబ్బులేదు; నెలజీతం రాగానే తీసుకుందువుగాని...ఏమన్నా సర్దగలవా?"

ఇంత కష్టసమయంలో అడ్డుపడకపోతే — ఇంకెందుకొచ్చిన స్నేహితం? అందులోనూ, పంటబాపతు డబ్బు వచ్చి వారంకూడా కాలేదాయె!

"ఊఁ. తీసుకో—ఎంతకావాలీ?" అన్నాను.

"ముప్పై—"

"ముప్ఫయ్యా! రాజమండ్రీయేనా?"

"లేదు...ఆమె విశాఖపట్నం హాస్పిటల్‌లోవుంది"

ఇక నేనేమీ మాట్లాడకుండా, అతనికి ముప్ఫయి రూపాయిలూ ఇచ్చి, వెంటనే బయలుదేరి వెళ్ళమని సాగనంపాను.

భోంచేసి, యీజీఛైర్‌లో పడుకొని చల్లగాలి పీలుస్తూ ఆలోచించసాగాను. ఎంత ప్రయత్నించినా సాయింత్రం చూసిన ఆమె ముఖం మరుపు రాకుండావుంది. ఆ అందాన్ని తొందరపడి, బజారు వస్తువులాగు అమ్ముకోకపోతే ఎంత

విలువ ఉండేది! కాని అప్పుడు ఇలాంటి ప్రాణుల [illegible]?

ఇలాంటి పిల్ల నాభార్యయితే? ఈ తలపురాగానే, రాత్రి ఎదరోసరికల్లా, 'ఎందుకొచ్చిన జీవితం?' అన్నట్లు, యీరోజు ఏమంటూ మార్పేమీ లేకుండానే ఒకవేళవున్నా వయస్సులో మరోకరోజు హెచ్చిందన్నట్లు సూచిస్తూ, పడకగదిని ప్రవేశించే భార్య జ్ఞాపకం వచ్చింది. ఇన్నాళ్ళూ నేను గుర్తించలేని అనేక లోపాలు నాభార్యలో కనిపించినయ్. అసలు అంత తొందరపడి పెళ్ళి చేసుకున్నాను కాని ... ఆ వేశ్య లాంటి అందమైన పిల్లకోసం ఇంకా ఆగినట్లయితే ఎంత బాగుండేది! కాని తొందరపడకపోతే వృధాపోవాల్సిన జీవితంమాట జ్ఞాపకం రాలేదు. లోకం చూసిన సౌఖ్య మెక్కడవుందో తెలుసుకోలేక, ఒకవేళ తెలుసుకున్నా ఆశలు వదులుకోవాల్సి—ఇంత వెధవగా ఎలా బతుకుతున్నానా అనిపించింది.

ఆపిల్ల నాభార్యకావటం అసంభవం! కాని భార్యాత్వాన్ని వహించటం సంభవం. కాని యీ జీవితంలో అందుబాటులో వున్న అలాంటి సౌఖ్యాన్ని ఒక్కసారైనా అనుభవిస్తేనేం? టోకుబేరం కుదరనప్పుడు, చిల్లరబేరాల్ని వదులుకోవటం దేనికీ? పాపమూ, అవినీతీ—వీటికి అందరి ఎదుటా భయపడటమూ లేక భయపడుతూన్నట్లు నటించటమూ, ఉగ్గుపాలతో పెట్టబడి నాలో జీర్ణించిందయినా, యీచీకటిరాత్రి అంతగా భయపడాల్సిందేమీ లేదు: ఇది ఆమె ఆకర్షణలోని మహాత్మ్యమేనేమో! పాపం అనేదాంట్లో మానవుడి ఆనందంలో ముప్పాతిక భాగాన్ని దాచి, ఇలా అందరికీ అన్యాయు

చెయ్యటాన్ని ఒక్కసారిగా గుర్తించగలిగాను ... ఇక డబ్బువిషయం—ఎంతడబ్బు ఖర్చు కావటంలేదు? హాయిగా బతికేందుకు కాకపోతే, యీ వెధవడబ్బు ఏంచేసుకోను? ఇన్నాళ్లూ ఎక్కువ ఖర్చుతో తక్కువ సౌఖ్యాన్ని కొనుక్కున్నాం: కాని యీ బేరంమాత్రం నాకు బాగా లాభించేదిలాగే కనిపించింది. మంచి అనుభవంలేని సంపాదన నిష్ప్రయోజనమనే సిద్ధాంతాన్ని, నాలాగే ఇదివరకే లోకంలో చాలామంది ఇలాంటి సందర్భాల్లో కనిపెట్టారని తెలియక—నేనే మొట్టమొదట కనిపెట్టినట్టు భావించుకున్నాను.

ఏకారణాలవల్ల నేను యీసందర్భంలో పొరపడకూడదో అవన్నీ బలహీనమయినై. నిజానికి ఇందాక రాజా ఎదుట తిట్టాలనన్నమాట ఒకాని, లోపల మనస్సుపీకుతూ నేవుంది. పైన నీతిపరుడి బురఖా తగిలించుకోకపోతే లోకం ఏమంటుందో అన్నభయంతో బయటకు తియ్యాలైంది...కాని ఆ లోకానికి తెలియకుండా చెయ్యగలిగే పనులు ఎన్నిలేవు? పట్టుకోకపోతే దొరతనమయ్యేది, పట్టుకుంటేకద — దొంగతనమయ్యేది? ఈ చీకట్లో పనులు మానుకొని, నన్నుపట్టుకునేందుకని, నన్ను ఎరిగినవాళ్ళు ప్రత్యేకంగా నాకోసం ఎవరు కాచుకు కూర్చొనచ్చారు? ...ఇంతచిన్న విషయాన్నిగూర్చి ఇంతసేపు ఆలోచించటమేమిటి? వెంటనే నిశ్చయంతో, సినిమావంకమీద రోడ్డెక్కాను.

ఒక్కరాత్రి పాతికరూపాయల సౌఖ్యం, పదిహేనురోజుల ఆఫీసుపనికి సరిపడే కష్టాన్ని అనుభవించబోతున్నాను. డబ్బు విలువ తెలిసినకొద్దీ—యీ సౌఖ్యం విలువకూడా పెరుగు

తుంది కాబోలు! ఈతలపులతో రక్తం సిద్ధంగావున్నానంటోంది. కాలు చరచరా ముందుకు సాగింది.

ఆమె ఇంటిమెట్లు ఎక్కబోతున్నాను. తలుపుదగ్గర రెండు కంఠాలు వినిపిస్తున్నయ్. చీకట్లో నక్కి విన్నాను.

"మళ్లీ దర్శనం?" అందామె.

"వీలుచూసుకొని వస్తాలే...నిన్ను మరిచిపోగలనా?... …రే పన్నెండయింది, వస్తా—"

ఈ రెండో కంఠం బాగా పరిచయమైందే ... కాస్సేపటిల్లా రాజా సిగరెట్టు కాల్చుకుంటూ, తృప్తికలిగిన ఆనందాన్ని సూచించేందుకల్లే, తలెత్తి పొగవదుల్తూ, చుట్టుపక్కల చూడకుండానే రోడ్డున పడ్డాడు. ఇదా ఇతని హాస్పిటల్ ప్రయాణం? ఇందుకా అప్పు?

మర్నాడు సాయంత్రం పనిగట్టుకొని, రాజా ఇల్లుదూరమైనా లెక్క చెయ్యకుండా వెళ్లాను. రాజా తలుపుతీసి, నన్నుచూసి రెండడుగులు వెనక్కి వేశాడు.

"ఊరు వెళ్లలేదేం?" అన్నా సంభాషణ మొదలుగా.

"రాత్రి వెళ్లి—తిరుగుబండిలో..." నీళ్లు నమిలాడు.

ఈ తప్పుచేసినవాణ్ని చూస్తే నాకేదో లేనిఅధికారం వచ్చినట్టయింది; అందుకోసమే యీపాడు బుకాయింపు నా కోపానికూడా కారణమైంది.

"నాకు తెలుసులే...రాత్రే రానూ పోనూ—పాతిక రూపాయిలలో ప్రయాణం పూర్తయిందికదూ?" అన్నాను.

రాజా తెల్లమొగంవేసి, తలవంచి కాస్త ఆలోచించి నవ్వుతూ అన్నాడు: "ఆఁ...ఆగు ప్రభుద్ధుడివి నువ్వుకూడా.

తయారయ్యావన్న మాట ?"

"నేనా ?" అన్నా, ఇతనికెల్లా తెలిసిందా అని ఆశ్చర్య పడుతూ.

"ఆఁ. నువ్వేస్వామీ! ఆ సమయంలో తమరక్కడికి రాకపోతే, నాసంగతి ఎల్లా తెలిసిందో కాస్త చెప్పా—" అని విసగబడి నవ్వసాగాడు.

ఒకణ్ని తప్పుచేసినవాణ్నిగా నిలబెట్టాలనివెళ్లి, నేనూ తప్పుచేసినవాణ్నే అయ్యానన్నమాట! ఇంతకుముందు రాజా మీద నాకు ఏర్పడ్డ చిన్నచూపల్లా, క్షణంలో మాయమైంది.

"అబ్బాయీ! ఇది మానవ సహజం: ఇందులో విచారించాల్సిందేమీ లేదు...అందరూ ఇంతే!" అన్నాను. తప్పు చేసిన మానవుడు, తనతప్పును మానవ ప్రపంచానికంతటికీ అంటగట్టి వాటిలోనే విధిగా తనకు రావాల్సిన క్షంతవ్యతను తెచ్చుకునే విధానాన్ని యీ విజ్ఞానంతో కనిపెట్టగలిగి,

తప్పుచేసినవాడు, తనలాంటి ఇంకోణ్ని, ఆ తరువాత తననుకూడా సమర్థించుకోవటాన్ని రూపిస్తూ, రాజా "నిజం... నువ్వు చెప్పింది ముమ్మాటికీ నిజం—" అన్నాడు. గుప్పెటతో చెక్క టేబిల్ మీద గుద్దుతూ.

ఆతరువాత, ఆమెలోని సౌందర్యాన్నీ, ఆమె రసికత్వ ప్రదర్శనాల్నీగూర్చి— ఇద్దరమూ చాలాసేపటివరకు చర్చించుకున్నాం.

మార్చి, 1942

మూర్ఖుడు

"నువ్వు నాదగ్గర ఉండిపోరాదూ— నెలకు రెండొందలు ఇస్తాను—" అన్నాడు. ఆమెకళ్ళల్లోకి చూస్తూ.

ఆమె ఇష్ట పడనట్టుగా చూసింది.

"నాదగ్గరుంటేనా — పువ్వుల్లోపెట్టి పూజిస్తూ, నీ జీవితానికి ఏలోటూ లేకుండా చూస్తానూ?"

"ఎందుకులెండి...మాకాపరం ఇంత మాత్రంగా గడుస్తే చాలు"

"కాపరం!" అని నవ్వి, "భార్య అందాన్ని గ్రహించలేని భర్తదగ్గర ఏం సుఖపడుతావ్?" అన్నాడు.

"ఆయన గ్రహించలేదని మీకెల్లా తెలుసు?"

"ఆఁ...ఎందుకు తెలియదూ? భార్య అందాన్ని ఒక్క రాత్రి రెండొందల రూపాయలకు అమ్ముకోనటమే కదూ గ్రహింపు?"

"పాపం ఆయన్నుమాత్రం ఏం చెయ్యమంటారు? ...నుంచి చదువే చదివారు. పుష్కరం కష్టంతో, రెండు మూడు వేల రూపాయిల ఖర్చుతో కొనుక్కున్న విజ్ఞానంతో ఆయన్ను లోకంలో ఏ ఒక్కరూ, ఏ విధంగానూ ఉపయోగించుకోలేక పోయ్యారు. కనీసం పొట్టగడిచేందుకు చిన్న ఉద్యోగం కూడా దొరికిందికాదు. పగలల్లా ఎన్నిచోట్ల వెతికినా—సంపాదనే కన్పించదాయె...ఆవిజ్ఞానంలో ఎవరైనా బోధించారా సంపాదనను!—"

"భార్యను పోషించుకోలేని వాడిదగ్గర నీకేం సుఖ

ముంటుందీ? ఈ మేడలూ, యీ మెత్తని పరుపులూ, అడగకముందే హాజరయ్యే వస్తువులూ, పరిచారికలసేవా— నీకేం అర్థమౌతాయ్? సూర్యచంద్రులు తొంగిచూసే ఆ పూరిపాకలో నీ సువర్ణశరీరం మట్టిలో దొర్లుతూంటే నేనైతే సహించగలనా? జీవితం నీ కెల్లా అర్థమౌతుందో మరి!"

"జీవితం? ఏం మేడల్లోనేవుందా సౌఖ్యం? ఉండే మీకు నాలాటి అందకత్తెలకోసం రాత్రింబగళ్ళు తలబద్దలు కొట్టుకోవటం. ఎందుకు?—మీకు తెలుస్తుందా, అసలు జీవితం? కరెన్సీనోట్లతో బరువెక్కిన జేబుల్తో, అనేకసుంద సానుభూతినీ, సహాయాన్నీ కోరకముందే తెచ్చుకోగల మీకు—మానవుడి బతుకెలా అర్థమౌతుంది? రోజంతా పని చేసినా కనీసం పొట్ట నింపుకోలేని నిర్భాగ్యుల గోడు విన్పిస్తుందా సిమెంటుతో అందంగా కట్టుకొన్న యీ గోడల్ని దాటి?! ఒక్కనాడు డబ్బేమీ లేకుండా, పట్టణంలో ఆకలి తీర్చుకొనేందుకు ప్రయత్నించండి—జీవితం తెలుస్తుంది—"

"అందుకనే...అంత కష్టపడకుండానే నాదగ్గర ఉండమనటం. ప్రాణసమానంగా ప్రేమిస్తూ..."

మాట మధ్యలోనే అందుకొని, "ప్రేమా? దేనికి? ఆకలి తీర్చుకొనేందుకా? హృదయం లో దాచుకొని గాలి పీలుస్తూ బతికేందుకా?—నేను మీ భార్యనైతే మాత్రం ఏం లాభం? అన్ని అవకాశాల్నీ చేతుల్లో పెట్టుకున్న మీరు, అందమైన అమ్మాయినీ, ఆమెతోపాటు మరి కొంత ఆస్తినీ కూడా సంపాయించుకున్న మీరు—మీ భార్యతో తృప్తిపడక నాదాకా రావటం దేనికి? మీ కృతజ్ఞత ఏమైంది?

ఇక నేనే మీ భార్యనైతే—ఆకలి సమస్యపోయి, దాని స్థానే మీ కున్నలాటి కొత్త సమస్య తయారయ్యేది... ఇప్పుడు కనీసం నాకు సానుభూతి చూపే ప్రాణి, జీవిత మార్గాన తోడు నీడగా ఉండే ప్రాణి ఒక్కటివుంది—అది నాకు చాలదూ?"

పిల్లజమీందారు ఆలోచిస్తున్నాడు—ఆమెను సమ్మించి తనదాన్నిగా చేసుకొనే ఇతర మార్గాల్ని. భర్త మీద ఆమెకు ఎలాగైనా ద్వేషభావం కల్పించి, ఆశను చూపుతూ ఊరించి, తన ఉంపుడుకత్తెల సంఖ్యకు మరొకటి కలుపుకునే సమస్య ఒక్కటే అతనిలో పనిచెయ్యసాగింది.

"అదికాదు...నేనైతే వెధవడబ్బుకోసం—"

"అవునవును...డబ్బు వెధవదేకదూ? అది మీదగ్గర అనుభవించలేనంత వుందికనక, మీ దృష్టిలో దానికి విలువేముంటుందీ! కష్టపడి సంపాయించటం కాదుగా—సౌఖ్యాన్ని వెతికి, ఎక్కడ ఎంత వెలకు దొరుకుతుందో చూసుకొని కొనుక్కోవటమూ, ధనవ్యయకళాభ్యాసమేగా మీ నిత్యకృత్యం? డబ్బనేదాన్ని కల్పించి లోకంలో ఎటుపోయినా కనీసం బతికేందుకు దాంతోనే అవసరాన్ని ఏర్పర్చి, అది లేందే క్షణంకూడా బతికేందుకు వీల్లేకుండా చేశారు!"

"నీకు హృదయంలేదూ? వెలకు అమ్ముడుబోతూంటే ఎలా ఊరుకున్నావు? తన స్వార్థానికిగాను ఉపయోగపడే భార్యాత్వంతోనే నీకు తృప్తన్నమాట?" అన్నాడు, ఆమె మనసును విరిచే మాటల్ని ఊహిస్తూ.

"ఆయనమీద తప్పువేస్తారెందుకూ? ఆయనంటే నాకెంతో

గౌరవమో మీకేం తెలుసు? నా కోసం, సంసారం కోసం ఆయన ఎంత కష్టపడుతున్నాడో నాకు తెలుసు కనుకనే ఇందుకు ఒప్పుకున్నాను—నా స్వార్థంకోసం నేను ఆయన్ను ఉపయోగించుకోవటంలా? ఆయన ఎవరికీ పనికి రాలేదు; కాని నేనుమాత్రం మీలాంటి ఐశ్వర్యవంతులకు పనికొచ్చాను—అంతే భేదం! ఎంతో నచ్చచెప్పి యీ మొట్టమొదటిసారి యీ సంపాదనలో కష్టపడేందుకు ఆయన్ను ఎలాగో ఒప్పించి—"

"ఇది కష్టపడటమా?" అన్నాడు, కొత్తరకం మాట విన్నవాడిలాగు.

"కాక మరేమనుకున్నారు? మిమ్మల్ని కోరివచ్చి మీ ఒళ్లో పడ్డాననుకున్నారా!"

నవ్వాడు, పిచ్చివాళ్ళకి సానుభూతి చూపుతూన్నట్టు.

"అవును—అవిషయాన్ని మీరెల్లా ఒప్పుకుంటారు? మీలాగే నేనుకూడా సౌఖ్యాన్ని అనుభవించానని భ్రమిస్తున్నారు. కాని, నేను నిజంచెపుతున్నాను—మీరెల్లాతిప్పితే అల్లాతిరిగే కీలుబొమ్మగా మారాను. నేనంతో వున్న అందగత్తె మీనాక్షి మీకు చిక్కలేదు; ఆమె మనసూ, వాంఛలూ, హృదయమూ ఆత్మ మినహాగా మిగతా తోలు శరీరమొక్కటే మీకు దొరికింది...ఈ విషయాన్ని ఒప్పుకుంటే—"

"ఐతే శరీరాన్ని అమ్ముకున్నావన్నమాట—"

"అంతే! శరీరాన్ని. కష్టానమ్ముకోకుండా జీవించే మానవప్రాణిని చూపండి. నాకష్టాన్నిమీరు కొన్నారు—ఎక్కువ

డబ్బుంది కనక: నేను కావాలనేవాంఛ గత ఎనిమిది నెల్ల నుంచీ గాఢంగా మిమ్మల్ని బాధిస్తోంది కనక ఎక్కువ వెల ఇచ్చారు—"

"నేనంటే నీకు ఇష్టంలేదూ?" అన్నాడు అనుమానం తీరక.

"ఊహుఁ...ఇష్టముంటే— యీ డబ్బు అవసరం కలగనినాడు, మీరునాకోసం తిరుగులాడిన ఎనిమిది నెలల లోనూ ఎప్పుడో ఒకరాత్రి నాఅంతట నేనే వచ్చేదాన్నిగా? బజారువస్తువుల్ని కొన్నట్టే నా 'అయిష్టత'ను కూడా కొని, నేను యిష్టపడ్డట్టుగానే భావించి నాబాధతో ఆనందించారు"

"మోసం చేశావన్నమాట?"

"మీకు తెలియదూ ఇదంతా నటననీ, మోసమనీ! తెలియనట్టుగానే నటిస్తేకాని ఆ ఆనందంవుండదు!"

అతనికి పెద్ద దిగులుపట్టుకుంది; ఆమె చెప్పేవే నిజమైతే—ఆమె అయినా, ఆమెలాటి రబ్బరుబొమ్మయినా ఒకటే! కాని యీమాటను తను నమ్మకుండా వుండేందుకుగాను పడుతూన్న అవస్థను మాత్రం అతను గుర్తించలేక పోతున్నాడు. నాటకంలో కిరాయికి వచ్చిన నటిలాగు ఆమె ప్రవర్తించినదన్నమాట!...కాని. ఏమైతేనేం; ఆమెను తనతో కొన్నాళ్లపాటు కలిపి తిప్పుకుంటేకాని ఆమె తన గొప్పను గ్రహించలేదు. అందుకు ముందు రాహువులాగు అడ్డుపడే ఆభర్తమీద పగింపు పుట్టించటం అతనికి అత్యావసరంగా తోచింది.

" ఎల్లాగయినా ఆమూర్ఖుణ్ని చూసే మురిసి

పోతూంటావ్. ఈ రాత్రిలాగే ఇంకా కొన్ని రాత్రులు ఇల్లాగే ఆహుతవుతే—ఆలోచించుకో...”

“అందుకని ఇప్పటినుంచే మీకు ఆహుతవమంటారు? మీ దయవల్ల యీ రెండొందలూ డిపాజిట్ కడితే దొర ఆయనకు ఉద్యోగం ఇస్తానన్నాడు—”

“ఆదొరదగ్గరికే వెళ్ళలేకపోయ్యావ్?” అన్నాడు, కోపంతో.

“అతనేమంత మూర్ఖుడుకాడు. బాధను కాస్తోకూస్తో గుర్తించగలడు కనకనే—ఉద్యోగం ఇస్తానన్నాడు...పాపం ఆయన ఎక్కణ్నుంచి తెస్తాడు డబ్బును? ఆబీదరికంలోని బాధ మీకెల్లా తెలుస్తుంది? ఆయనలో లోపంమాత్రం ఏముంది? బలహీనుడా? ముసలివాడా? అసమర్థుడా? తెలివితక్కువవాడా?—”

“మహా విజ్ఞానవంతుడులే—భార్యను ఉపయోగించుకోవటం చేతకాక—?”

“చేతకాక?” అని హేళనచేసి, “ఇది అవసరం కనక సరిపోయింది. నేనేమీభార్యనైతే, పెద్దఎరగా ఏజామీనో చూపినట్లయితే—నన్ను బలవంతాన్నయినా ఇలాంటి పనికి పంపేవాళ్ళేమో?—మీ మేడల జీవితానికీ, లోకంలో మాలాంటి జీవితాలకూ చాలా భేదంవుంది ... ఒక్కరాత్రికే మీ దృష్టిలో నా విలువ ఎంత తగ్గిందో చూడండి: మొదటి రాత్రి రెండొందలు ఇచ్చిన మీరు ఇకనుంచీ నెలకు రెండొందలు ఇస్తామని ఆశపెట్టారు. ఒక నెలగడవగానే మొత్తం జీవితానికి రెండొందలని అనేందుకు మాత్రం సందేహం

ముందీ?”

తగ్గిన ఉద్రేకంతో ఆలోచనలో పడ్డాడు. ఎంత ర్యంగా అంది...ఇదివరకు తను అనుభవించిన సుందరీ ణులందరూ ఇలాగే బాధపడుతూ, కిక్కురుమనకుండా రుకున్నారా? లేక తనఐశ్వర్యాన్ని చూసి భయపడి, తమ నిని పూర్తిచేసుకొని వెళ్ళిపోయ్యారా?...అవును; కామ ్వరంతో వేడెక్కిన తన శరీరానికి అన్నివాంఛలూ తీరిన విలాగు, ఏవిధమైన ఆనందాన్నీ తన కళ్ళలోంచి చూపకుండ మె ఊరుకోవటాన్ని తను ఇంకోవిధంగా తీసుకోవటం ర్ఖ్యమేనేమో?

“సరే...ఇంకా గంటసేపేగా నే నిక్కడ ఉండేది— లోచిస్తూ కాలం పాడుచేసుకుంటారేం?” అంది, ఆమె.

“నిన్నా...శవాన్ని తాకినట్టు...ఒద్దు—”

“ఉద్రేకంలో అవన్నీ ఎందుకు కన్పిస్తయ్?”

“ఇక చాలు—వెళ్ళు నే అనుభవించింది ప్రాణహీన రము నేమాట గుర్తొస్తూంటే బాధపడతాను. నీ అందం క్కర్లేదు...వెళ్ళు—”

ఆమె మెల్లిగా వెళ్ళిపోయింది. అతను కిటికీ దగ్గరికి వెళ్ళి టికి చూశాడు. ఆవెన్నెల్లో ఆభర్త, ఆమెభుజం మీద య్యివేసి, నడిపించుకు వెళ్తూండటం కన్పించింది... ర్తో, తనో—ఇద్దర్లో ఎవరు మూర్ఖుడో అతనికి ఇప్పుడు గా అర్థమైంది.

—ఐపోయింది— —ఫిబ్రవరి, 1942.

Printed by K. Gopala Rao - Prabhat Press, Guntur.

భక్తిరస గ్రంథరాజములు

భగవన్నుతి మూడుభాగములు (బొమ్మలతో)	0-10-0
భక్తబృందావనము (ప్రార్థనపద్యములు)	0-3-0
గీతామృతము వచనము (160 పేజీలు)	0-6-0
జ్ఞానామృతము (అన్ని ఉపనిషత్తుల సారము వచనములో)	0-8-0
ధ్యానామృతము (అనేక రకముల శ్లోకములు)	0-4-0
జీవితరహస్యము (వచనము)	0-6-0
అంజలి (హనుమత్ ప్రార్థనపద్యములు)	0-3-0
భక్తహృదయము	0-6-0
ఆనందసాగరము (వేదాంతసారము)	0-4-0
భక్తజీవనము (వచనము)	0-8-0
భగవద్గీత (శ్లోకములు మాత్రము)	0-8-0
మహిమ్నస్తోత్రము (సటీక)	0-3-0
ఆదిత్యహృదయము (సటీక)	0-3-0
సంధ్యావందనము (సటీక)	0-6-0

ఎవరికే పుస్తకములు కావలసినను
సుందరరాంఅండ్ సన్సు.
పబ్లిషర్సు, బుక్ సెల్లర్సు, తెనాలి.
అని వ్రాయవలయును.

Garvabhangam—Telugu short Stories
by **Dhanikonda Hanumantha**

Price R